# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 26, జూన్ 2025 | 16 పేజీలు




## అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

16వ పేజీలో...




# స్థానిక సమరానికి.. సై

ఎన్నికలకు రాజకీయ పార్టీలు సంసిద్ధం

సమయత్తమవుతున్న అధికార యంత్రాంగం

## సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశం

ఖమ్మం,బ్యూరో:(ప్రభాత వార్త) : స్థానిక పోరుకు రాజకీయ పార్టీలు సై అంటున్నాయి. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే కార్యకర్తలకు ప్రధాన పార్టీలు పిలుపునిచ్చాయి. 2024 ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసింది.అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో సెప్టెంబర్ 30వ తేదీలోగా స్థానిక సంస్థల నిర్వహణ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు బుధవారం తీర్పునిచ్చింది. దీంతో ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా స్థానిక పోరు వాతావరణం కనిపిస్తోంది.




2 లో..

ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలో 589 గ్రామ పంచాయతీలు, 287 ఎంపిటిసిలు, 20 జడ్పిటిసిలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి గాను 1607 పోలింగ్ కేంద్రాలు అవసరం కానున్నాయి. వీటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల పరిధిలో 481 గ్రామ పంచాయతీలు,244 ఎంపిటిసి స్థానాలు,22 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీటి పరిధిలో



16 లో..

# మెఘా కంపెనీపై.. ఏడాది నిషేధం

పెనాలిటీ విధించేందుకు షోకాజ్ నోటీస్

మన సీతారామా నిర్మాణంలోనూ ఈ సంస్థకే అగ్రాసనం

ఇక్కడ మాత్రం నాణ్యతకు ధోకాలేదంటున్న నిపుణులు

## కేరళలో జాతీయ రహదారి కూలిన ఫలితం

అశ్వారావుపేట/ప్రభాతవార్త

నిర్మాణ రంగంలో రారాజుగా వెలిగిపోతున్న "మెఘా" సంస్థకు కేరళ రాష్ట్రంలో ఎదరుదెబ్బ తగిలింది. కాసర్‌గడ్ జిల్లా చెంగల్..నీలేశ్వర్ సెక్షన్ లో కొత్తగా నిర్మిస్తున్న




2వ పేజీలో...

# డోలీ మోత.. తీరని వ్యధ

డోలీ బతుకులు మారేదెన్నడో..? !!

డోలి మంచమే 108 వాహనమైనది

అనారోగ్య సమస్య వస్తే అరిగోసలే

అభివృద్ధి.. అధికారుల కాగితాలకే పరిమితం.. ప్రజాక్షేత్రంలో శూన్యం

## విద్యుత్ షాక్‌తో తండ్రి, కొడుకు మృతి

2లో..













## స్థానిక సమరానికి సై

(మొదటి పేజీ తరువాయి..)

1271 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. 2025 జనవరి 5న ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ఆధారంగా పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ఫిబ్రవరిలో రూపొందించారు. తాజాగా మార్పులకు అనుగుణంగా పంచాయతీలు, వార్డు లు, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాల వారీగా పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితాను అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించారు. ఐతే కల్లూరు ను నూతన పురపాలకంగా ఏర్పాటు చేయడంతో అందులోని 5 ఎంపిటిసి స్థానాలతో పాటు 38 పోలింగ్ కేంద్రాలు తగ్గనున్నాయి. అలాగే సుజాత నగర్ మండలంలోని 5 ఎంపిటిసి స్థానాల పరిధిలో 28 పోలింగ్ కేంద్రాలను మ్యాపింగ్ చేయాల్సి ఉంది. సుజాత నగర్ మండలాన్ని కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపడంతో ఈ పరిస్థితి నెలకొంది. అధికార యంత్రాంగం సమయత్తం... ఎన్నికలు ఎప్పుడొచ్చిన విజయవంతం గా నిర్వహించేందుకు ఉభయ జిల్లాలో అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. ఓటర్ల జాబితా తయారి, పోలింగ్ కేంద్రాల గుర్తింపు తో పాటు బ్యాలెట్ పేపర్లు, బాక్స్ లను ఇప్పటికే సిద్ధం చేశారు. ఎన్నికల్లో కీలక పాత్ర పోషించే అధికారులకు హైద్రాబాద్ లో ఇప్పటికే ఎన్నికల శిక్షణ తరగతులు పూర్తి చేశారు. నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడిన కింది స్థాయికి తర్ఫీదు ను ఇచ్చి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.



# డోలీ మోత .. తీరని వ్యధ

కరకగూడెం, ప్రభాతవార్త

ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మాత్రం మారడం లేదు. ఉన్నట్టుండి అనారోగ్య సమస్య కానీ, ఆపద కానీ వస్తే ఇక అంతే సంగతులు డోలీ కట్టి మోయాల్సిందే. అదృష్టం బాగుండి బాధితులు బట్ట కడితే పార్లేదు. అనేక సందర్భాలు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ప్రస్తుత సమాజం అంబరాన్ని తాకినా అనేక గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక అవస్థలు తప్పడం లేదు. కనీస అవసరలైన విద్య, వైద్య సదుపాయాలు ఇప్పటికీ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతూనే ఉన్నాయి. మారు మూల పల్లెల్లోని ప్రజలు ముఖ్యంగా అడవుల్లోని నివసించే గిరిజనులకు రవాణా సదుపాయాలు కూడా కరువు అవుతున్నాయి. ఎప్పుడైనా ఆరోగ్యం బాగోలేకపోతే డోలీ మోతలే శరణ్యం అంటున్నారు అడవి బిడ్డలు. సమయానికి ఆస్పత్రికి చేరితే సరి, లేదంటే ప్రాణాలు గాల్లో కలవాల్సిన దుస్థితి. ఆదివాసీ గ్రామాలు మాత్రం నరకుపాలుగా మారుతున్నాయి. అత్యవసరం వచ్చిదంటే చాలు అడుగు తీసి అడుగు వేయాలేని దారులు... అంబులెన్స్ రాని రహదారులు, రహదారి మార్గాలు లేక అంబులెన్సులు రాక డోలిలే అంబులెన్సు అవుతున్నాయి. కరకగూడెం మండలంలోని ఏజన్సీ ప్రాంతమైన అశ్వాపురపాడు గ్రామానికి రోడ్డు లేక అంబులెన్సు వెహికిల్ రాక అత్యవసర పరిస్థితితో బాధపడుతున్న మడివి ఉంగమ్మ కు కుటుంబ సభ్యులు డోలి మంచం కట్టుకొని రెండు, మూడు




కిలోమీటర్లు మోసుకుంటూ వెళ్లి అంబులెన్సు ఎక్కిచాల్సిన పరిస్థితి బుధవారం మండలంలో చోటుచేసుకుంది. అశ్వాపురపాడు గ్రామానికి చెందిన మడివి ఉంగమ్మ బుధవారం పొద్దున్న అత్యవసర పరిస్థితి రావడంతో గ్రామానికి రోడ్డు కూడా లేకపోవడం కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేసి సమాచారం అందిచగా అంబులెన్స్ గ్రామానికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో రోడ్డుకి వచ్చి ఆగడంతో, మడివి ఉంగమ్మ భర్త జోగయ్యా కుటుంబం సభ్యులు డోలి కట్టుకొని అందులో ఆమెను కిలోమీటర్ల మేర మోసుకొని వచ్చి అంబులెన్సు ఎక్కించి కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కొరకు మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అభివృద్ధి అధికారుల కాగితాలకే పరిమితంగిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం



ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి అందుబాటులో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసి ఒక ఉన్నతాధికారిని నియమించినా పూర్తి స్థాయిలో గిరిజనుల సమస్యలు తీరడం లేదు. అంత అభివృద్ధి చేశాం ఇంత అభివృద్ధి చేశాం అని చెప్పుకునే ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం కాగితాలకే పరిమితం అవుతుంది తప్ప ప్రజాక్షేత్రంలో శూన్యమని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటువంటి విషాధ కర ఘటనలు చూసి చెమర్చే ప్రజాప్రతినిధులు, అధి కారులు అప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో నివారణ చర్యలకు కంకణబద్ధులు కాకపోవడం విచారకరం. ఏది ఏమైనా ఇక నుంచి ప్రభుత్వాలు చొరవ తీసుకుని అత్యాశలకు పోని అమాయక ఆదివాసీలకు కనీస అవసరాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

## విద్యుత్ షాక్‌తో తండ్రి, కొడుకు మృతి

ఇల్లందు టౌన్, జూన్ 25, ప్రభాతవార్త



ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామ పంచాయతీలోని ఎల్లాపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర విద్యుత్ షాక్ ఘటనలో తండ్రి, కొడుకు మృతి చెందారు. మరో మహిళ తీవ్రంగా గాయపడింది. గ్రామానికి చెందిన ఏనుగు నరసయ్య (55) తెల్లవారు జామున మూత్ర విసర్జన కోసం బాత్రూంకు వెళ్తుండగా, అనుకోకుండా విద్యుత్ తీగకు తగిలి షాక్‌కు గురయ్యాడు. తండ్రి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా గమనించిన అతడి కుమారుడు ప్రవీణ్ (30), తండ్రిని కాపాడేందుకు హుటాహుటిన వెళ్లి ప్రయత్నించాడు. దురదృష్టవశాత్తు ప్రవీణ్ కూడా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నరసయ్య భార్య ఎర్రమ్మ వారిద్దరినీ కాపాడేందుకు ప్రయత్నించగా ఆమె కూడా విద్యుత్ షాక్‌కు గురై స్పృహ కోల్పోయి గాయాలతో బయటపడింది. గ్రామస్థులు ఈ ఘటనను గమనించి వెంటనే ఎర్రమ్మను ఇల్లందులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ షాక్‌కు కారణమైన సాంకేతిక లోపంపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# రైతుల అభివృద్ధి కోసం బ్యాంకులు ఏర్పాటు

### కందుకూరు ఆడసర్లపాడుల్లో డిసిసిబి బ్రాంచ్లో ప్రారంభించిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి( ఏంసూరు) జూన్ 25 ప్రభాత వార్త

జిల్లా కేంద్ర సహకార బ్యాంకురైతుల అభివృద్ధికి బ్యాంకులు తమ వంతు సహకారం అందించి దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో బుధవారం పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ టర్మ్ రుణాలు,





వ్యవసాయ సంబంధిత రంగాల అభివృద్ధికి రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సహకార బ్యాంక్ బ్రాంచీలు స్థానిక రైతాంగానికి మేలు చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్, పంట నష్ట పరిహారం వంటి వివిధ కార్యక్రమాలను సకాలంలో అంద చేయాలని మంత్రి తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు, డిసిసిబి డైరెక్టర్లు చల్లగుండ్ల కృష్ణయ్య, గొర్ల సంజీవరెడ్డి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసిబి డిజిఎం వేణుగోపాల్ రావు, సర్వేశ్వర్ రావు, ఏజిఎం చందు రావు, మేనేజర్లు నాగలక్ష్మి, రజిత, అలీమ్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వెల్ది జగన్మోహన్రావు, ఫైజుద్దీన్, పుచ్చకాయల సోమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో తనిఖీలు

మెడికల్ కాలేజ్, టీచింగ్ హాస్పిటల్ లో సౌకర్యాల పరిశీలన.
సౌకర్యాల సేవలను ఆరా తీసిన జి.ఫణిందర్ రెడ్డి,
ఐఏఎస్.ఎండి టిజిఎంఎస్ఐడిసి.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త,** బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో తనిఖీలలో భాగంగా స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని రాష్ట్రం నుండి విచ్చేసిన పరిశీలక బృందం ఎండి టిజిఎంఎస్ఐడిసి జి.ఫణిందర్ రెడ్డి, ఐఏఎస్,డాక్టర్ రాజారావు ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ ,మెంబర్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వరంగల్, టిజి ఎంఎస్ ఐడిసి ఇంజనీర్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలసి సౌకర్యాల గురించి సేవలను పరిశీలించారు.ఈ పరిశీలక బృందం వైద్య కళాశాలలో ఎన్ఎంసి నిబంధనకి సంబంధించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా విషయాలపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని బయోకెమిస్ట్రీ , డిమాన్స్ట్రేషన్ రూమ్, ఫిజియాలజీ ,ఫిజియాలజీ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్ , డిస్సెక్షన్ హాల్, మ్యూజియం, ఎంబ్లమింగ్ రూమ్, ఇస్టో పేతాలజీ ల్యాబ్, గర్ల్స్ బాయ్స్ హాస్టల్స్ ,లెక్చర్ హాల్ వన్ ,లెక్చర్ హాల్ టు , లైబ్రరీ మొదలగు అన్ని డిపార్ట్మెంట్లను ప్రత్యేకంగా పరిశీలించి వాటికి సంబంధించి వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ మోహన లాల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి అన్ని విభాగాల వివరాలను తెలిపారు.వైద్య కళాశాలలో లేని సౌకర్యాలను గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని,యన్ ఎం సి నిబంధనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో సేవల గురించి ఆరా తీశారు. జనరల్ ఆస్పత్రిలోని అన్ని ఓపి ,ఐపి, ప్రసవ సేవలను, ల్యాబ్లను, పిల్లల వార్డు పురుషుల, స్త్రీల, సాధారణ వార్డులను, క్యాజువాలిటీని, ఆపరేషన్ థియేటర్లను వివిధ స్పెషలిస్టుల సేవలను విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎంఎన్సి అనుసరించి లేని సౌకర్యాల కోసం ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

## జర్నలిస్టు పై దాడి హేయమైన చర్య

కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన..
యూనియన్‌లకు అతీతంగా ప్రింట్,
ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మౌన నిరసన.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తాడువాయి మండల విలేఖరిగా ప్రముఖ దినపత్రికలో పనిచేస్తున్న వల్లగొండ శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా యూనియన్‌లకు అతీతంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ములుగు జిల్లా వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో, అన్ని మండలాలలో నిరసన తెలిపారు.పత్రికా స్వేచ్ఛపై విరుచుకుపడే దాడుల్ని తిప్పి కొట్టేందుకు ములుగు జిల్లా జర్నలిస్టులు నలుపు బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లాలోని అన్ని యూనియన్‌లకు అతీతంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మౌన నిరసన తెలిపిన అనంతరం విలేఖరి వల్లగొండ శ్రీకాంత్ రెడ్డిపై హత్యయత్నానికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అహర్నిశలు పని చేస్తున్న విలేకరులపై దాడి చేయడం హేయమైన చర్య అని,నిజాలను నిర్భయంగా వెలికి తీసే పత్రికా ధర్మాన్ని అణిచివేయాలనే ప్రయత్నంగా దీనిని పరిగణించాలని అన్నారు.జర్నలిస్టులు ప్రజలతో ప్రభుత్వానికి మధ్య వారధులుగా వ్యవహరిస్తున్నారని, వారిపై దాడి అనేది స్వేచ్ఛా వాతావరణానికి విఘాతం కలిగించే చర్య అని, జర్నలిస్టులు భయపడకుండా సమాజ హితంతో పనిచేయాలంటే, ప్రభుత్వం వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత వహించాలి అని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో షఫీ అహ్మద్, పిట్టల మధు, బొమ్మనబోయిన పృథ్వీరాజ్, బైకాని నటరాజ్,గాదె సుమన్, బిక్కునూరి సుమన్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కి వినతిపత్రం.
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి
ఎం డి అంజాద్ పాషా డిమాండ్.

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలోని ఈ సంవత్సరం ఈ ఆసంగి సన్నధాన్యం. సుమారు 33, 776,360,33 వేల 776 క్వింటాలు. ఆయా సెంటర్లో ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఆ ధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. సివిల్ సప్లై జిల్లా అధికారి కి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ భాష పాల్గొని మాట్లాడుతూ ఆయా సెంటర్లో ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి. రెండు నెలలు దాటుతున్న నేటి వరకు బోనస్ డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ధాన్యం డబ్బులు సకాలంలో చెల్లించి రైతులను ఆర్థిక ఇబ్బందుల నుండి దూరం చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసినారు. ప్రభుత్వం రైతు నేస్తం పేరుతోనే రైతులందరిని గందరగోళానికి గురి చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. కావున సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించి. అమాలి ఖర్చులను కూడా రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేనిచో రైతులందరిని సమీకరించి ఆందోళన పోరాటాలను కుదురుతం చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు. బండి నరసయ్య. బోడ రమేష్. మంకిడి కృష్ణయ్య. బానోతు నారాయణ సింగ్. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలతో భవిష్యత్తు చిత్తు.

లింగయ్య గౌడ్, ఎక్సైజ్ ఎస్ఐ.
*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,*



మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వాటి నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై లింగయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మోడల్ స్కూల్ అండ్ ఇంటర్ కాలేజ్ బందారుపల్లిలో నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాలు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రగ్స్, గంజాయి, ఓపియం మొదలైన మాదకద్రవ్యాలను వినియోగించిన, సరఫర చేసిన, నిలువ చేసిన వారిపై ఎన్డీపిఎస్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు కాకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని, మీ తోటి విద్యార్థులు ఎవరైనా గంజాయి,డ్రగ్స్ తీసుకోవడం చూసిన అధికారులకు ఫిర్యాదు చేయాలని మత్తు పదార్థాలు తీసుకునేవారు ఒంటరిగా ఉండటం, కళ్ళు ఎర్రబడటం, చేతులకు సిరంజి గుర్తులు కలిగి ఉండుట లక్షణాలను గమనించిన అధికారులకు సమాచారం అందించగలరని ఎస్ఐ చెప్పారు. సమాజంలో జరిగే అనేక నేరాలు డ్రగ్స్, గంజాయి తీసుకోవడం వల్ల జరుగుతున్నాయని నేరం నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు.మీ ఉన్నతమైన భవిష్యత్తును మత్తు పదార్థాల వలన నాశనం చేసుకోరాదని ఎస్ఐ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై టి లింగయ్య గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దేవిక, ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయుడి పై జరిగిన దాడిని ఖండించిన ఆదివాసీ సంఘాలు...

పాత్రికేయులకు, ప్రజా సంఘాలకు రాష్ట్రం లో రక్షణ లేదు..
దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త** ఆరవ గ్యారంటీగా ప్రజా స్వామ్యాన్ని రాష్ట్రం లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పౌరుల పైన, పత్రికా విలేకరుల పైన, ప్రజా సంఘాల పైన దాడులు జరుగుతూ ఉంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన మంగళవారం జరిగిన దాడిని ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు అయిన చింత సోమరాజు, కుంజ మహేష్, తాటి నాగరాజు బుధవారం తీవ్రంగా ఖండించారు. వెంకటాపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి అతిథి గృహం యందు ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి చింత సోమరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన జరిగిన దాడి అమానుషం మైనదని అన్నారు. ప్రజల సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు ప్రతీకారంగా అధికార పార్టీ ముసుగు లో దాడులు చేసిన రాజకీయ గుండాలను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లన్నీ అనర్హులు అయిన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించారని రాస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల లో అనేక అవకతవకలు జరిగాయని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఇటీవలే కాలంలో పాత్రికేయుల పైన దాడులు పెరుగుతున్నప్పటికి ప్రభుత్వం ఎటువంటి నివారణ చర్యలు చేపట్ట లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడ్డ దుండగులను అరెస్ట్ చేసి ప్రభుత్వం తమ శుద్ధిని నిరూపించు కోవాలని అన్నారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేయక పోతే దశలు వారీగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి , ప్రభుత్వ తప్పులను ప్రజలకు తెలియజేసే పాత్రికేయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమం లో మడకం నరేష్, ఉయిక గోపి, బొగ్గుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన
## గట్టమ్మ వద్ద పారిశుద్ధ్య చర్యలు

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*



ములుగు మండలం గట్టమ్మ దేవాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రఘు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. వరంగల్ ఉమ్మడి జిల్లా టాబ్లాయిడ్ లో ఘట్టమ్మ వద్ద కొరవడిన పారిశుద్ధ్య చర్యలు అనే శీర్షిక బుధవారం కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన జాకారం పంచాయతీ కార్యదర్శి ఉదయం నుండి పంచాయతీ సిబ్బందితో దేవాలయం పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని వ్యర్థపదార్థాలను తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు పంపించారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## అదనపు ఎస్ఐ నాగబిక్షం



బూర్గంపహాడ్ ,జూన్ 26, ప్రభాతవార్త: యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్య సాధనకై కృషి చేయాలని అదనపు ఎస్సై నాగబిక్షం అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ చిన్య అధ్యక్షతన బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. మండలంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు.అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేయాలని అన్నారు.డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు వితరణ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో నన్నపనేని హైస్కూల్ నందు రోటరీ మాం డేటరీ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దారా బాలాజీరావు , సెక్రెటరీ విద్యాసాగర్ పాస్ట్ ప్రెసిడెంట్ వీరయ్య బాబు, యశోద రామచంద్రరావు ,మహమ్మద్ రఫీ అదేవిధంగా ప్రెసిడెంట్ నామని షేక్ అజీమ్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు, ఉపాధ్యాయులు, సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి డోనర్ గా వ్యవహరించిన రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ ధన్యవాదములు తెలియజేశారు.

# యువకుల మధ్య ఘర్షణ .. ఒకరి మృతి

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని శిల్పినగర్ లో గల తిరుమల లాడ్జ దగ్గరలో యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ముదిరాజు బజార్ కి చెందిన తిప్పల మనోజ్ అనే యువకుడు మృతి చెందాడు. స్థానికులు చెప్తున్న సమాచారం మేరకు ట్రాలీ వ్యాన్ మీదున్న ఇద్దరు యువకులతో తిప్పల మనోజు అనే వ్యక్తి వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో ట్రాలీ వ్యాన్‌లో ఉన్న వ్యక్తులను లాగబోయి అదుపుతప్పి వ్యాన్ కింద పడటంతో తిప్పల మనోజ్ అనే యువకుడు(17) మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి సమాచారం మేరకు అక్కడ ఉన్న సీసీ కెమెరాలు కూడా పరిశీలిస్తున్నట్లు తెలియజేశారు తెలియజేశారు.

# మంత్రి శ్రీహరిని కలిసిన సతీష్

బూర్గం పహాడ్, జూన్ 26, ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ని హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో టిపిసిసి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్ రాజు యాదవ్ తో కలిసి బుధవారం మర్యాద పూర్వ కంగా కలిశారు.శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రతిమతో కూడిన జ్ఞాపికను అందజేశారు.

# మారుమూల గ్రామంలో హెల్త్‌క్యాంపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పిహెచ్‌సి పర్ణశాల సబ్ సెంటర్ పరిధిలో గల కొండ వాయి గ్రామంలో డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్ష చేశారు. అదేవిధంగా ఇద్దరు బాలింతలకు పరీక్షించడం నిర్వహించారు. జ్వరం ఉన్న ఇద్దరికి రక్తపూతలను సేకరించి మందులను అందజేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం సావిత్రి, ఎంఎల్‌హెచ్‌పీ భాగ్యవతి, ఎల్‌టీ సురేష్, ఆశా కవిత తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అమెరికా అండతో పాలస్తీనా,ఇరాన్లపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాలని సిపిఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి మాట్లాడుతూ .. గత కొద్ది రోజులుగా ఇజ్రాయిల్ ఏకపక్షంగా పాలాస్తీనా ఇరాన్ దేశాలపై యుద్ధం చేస్తోందని, ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా నిలబడడం సరైనది కాదని అన్నారు. ఇరాన్ అను పరీక్షలు నిర్వహిస్తోందని నెపంతో అమెరికా కూడా యుద్ధంలో పాల్గొనడం అత్యంత హేయమైన చర్యాఅని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి చెబుతున్న పట్టించుకోకుండా యుద్ధం కొనసాగించడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అని అన్నారు. యుద్ధం వల్ల పాలస్తీనాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆహారం దొరకకపోవటం వల్ల ఇసుక తింటున్నామని ఓ పసిపాప సోషల్ మీడియా వేదికగా పేర్కొనడం కలచి వేస్తోందని అన్నారు.. గత అనేక సంవత్సరాలుగా భారతదేశం ఇరాన్ కు అండగా ఉంటూ తన అలీనా విధానంను అమలుపరిచిందని, నేడు కేంద్రంలోని బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం సోచనీయమని అన్నారు. తక్షణమే యుద్ధం ఆపాలని చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా,పట్టణ కార్యదర్శులకు సభ్యులు వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి, ఏ.రత్నం,కుంజా శ్రీనివాస్, నాగరాజు, అజయ్ కుమార్, కనక శ్రీ, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస రావు రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి, మల్లిఖార్జున ఖర్గే,సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు బుధవారం ఒక ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలిపారు. పరిమి శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఇది ఇందిరమ్మ రాజ్యం అని,ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని,మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని, రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితవు పలికారు. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని,అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరొక సారి ధన్యవాదాలు తెలిపారు.

# పేదోడి సొంత ఇంటి కల ప్రజాపాలనలో సాధ్యమైంది

## -ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ ,జూన్ 26, ప్రభాతవార్త: పేదోడి సొంతింటి కల ప్రజా పాలనలో సాధ్యమైందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి, మోతే గ్రామాలలో సిసి రోడ్లను బిటి రోడ్డు ను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు చెక్కులను అందించారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సుమారు కోటి 43 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను, బీటీ రోడ్డును ప్రారంభించామని అన్నారు. ప్రజా పాలనలో ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ ల అమల్లో భాగంగా ఇప్పటికే ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ ,ఉచిత గ్యాస్ కనెక్షన్ లతో పాటు ఇందిరమ్మ ఇల్లు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శిరీష ఎంపీడీవో జమలారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ,పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం ప్రత్యేక రైళ్లు

**- ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్**

కొత్తగూడెం, జూన్ 25 – ప్రభాతవార్త:



తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డీఎస్పీజీపీ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

**- ప్యాకేజీ వివరాలు (ఐదు జ్యోతిర్లింగ యాత్ర):**

ఉజ్జయిని (మహాకాళేశ్వర్ – ఓంకారేశ్వర్– త్రయంబకేశ్వర్ – భీమశంకర్ – ఘృష్ణేశ్వర్. ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర రూ.14700, 3ఏసీ ధర రూ.22,900, 2 ఏసీ ధర రూ.29,900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, నాందేడ్, ముధ్ఖడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది.

**- సౌకర్యాలు...**

రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281495843, 9281030750, 9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు వెబ్సైట్ ని సంప్రధించాలని తెలిపారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ (కౌన్సిలింగ్)

రుద్రంపూర్, జూన్ 25 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు ఆర్.సి.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్‌లో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన/ మరణించిన ఉద్యోగుల వారసులు 04 (నాలుగు) మందికి పద్మావతి ఖని ఏజెంట్ కార్యాలయంలో ముఖాముఖీ (కౌన్సిలింగ్) వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమక్షంలో నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని మైన్ ఏజెంట్



బి.రవీందర్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం (ఈ ఎం) టి. శ్రీకాంత్, ఎస్ఈ (ఈ ఎం) ఎస్.కే కరీముల్లా, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యునిగా టీఎస్ పవన్‌కుమార్

**- అభినందనలు తెలిపిన బీఎంఎస్ నేతలు**

కొత్తగూడెం, జూన్ 25 – ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్– బీఎంఎస్‌లో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న టి.ఎస్. పవన్ కుమార్‌ను జాతీయ బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, జెబీసీసీఐ–11వ స్టాండర్డైజేషన్ కమిటీకి భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) తరఫున సభ్యునిగా నామినేట్ చేసినందుకు నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ – బీఎంఎస్ కార్యదర్శి, జెబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీఎంఎస్ యూనియన్ తరఫున స్టాండర్డైజేషన్ కమిటీలో ప్రాతినిధ్యం లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన కొత్తకాపు లక్ష్మారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జెబీసీసీఐ–11వ వేతన ఒప్పందంలో, క్యాడర్ స్కీమ్, ప్రమోషన్లు, డిజిగ్నేషన్ల మార్పులు వంటి ముఖ్యమైన అంశాలు స్టాండర్డైజేషన్ కమిటీలో చర్చించబడి తుది నిర్ణయాలు తీసుకోబడతాయని వివరించారు. ఈ కమిటీలో భాగస్వామిగా టి.ఎస్. పవన్ కుమార్ సేవలు సింగరేణి కార్మికుల హితానికి ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే చింతలపూడి సత్యంకు మనమిచ్చే ఘన నివాళి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం/సుజాతనగర్, జూన్ 25 – ప్రభాతవార్త:



పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే అమరజీవి కామ్రేడ్ చింతలపూడి సత్యం అన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ ప్రాంత ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన చింతలపూడి సత్యం గారు 31 వర్ధంతి కామ్రేడ్ కాత్రాల తిరుపతిరావు అధ్యక్షతన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... చింతలపూడి సత్యం గారి ప్రాంతంలో భూస్వామ్య పెత్తం దాడి దోపిడిదారి విధానాలకు వ్యతిరేకంగా 1980 ప్రాంతంలో కాసాని అయిలయ్య గారి నాయకత్వంలో పోరాడి ఈ ప్రాంత పేద ప్రజల కోసం హక్కుల కోసం కార్మిక హక్కుల కోసం పోరాడినటువంటి నాయకుడు కామ్రేడ్ చింతలపూడి సత్యం అని 1980లో జరిగినటువంటి ఆనాటి కూలీల కూలీ రేట్ల పెంచాలని కోరుతూ జరిగినటువంటి పోరాటంలో నాటి పాలకులు పెట్టినటువంటి కేసులో 30 రోజుల పాటు వరంగల్ జైల్లో ఉండి కూలీ రేట్లు పెంచే వరకు పోరాడినటువంటి వీరుడు కామ్రేడ్ చింతలపూడి సత్యం గారు అని ఈ ప్రాంతం నుండి పాపుకొల్లు దాకా జరిగినటువంటి సిపిఎం పార్టీ విస్తరణలో అనేక పోరాటాలు చేసి పార్టీ విస్తరణకు పాటు పడినటువంటి కామ్రేడ్ చింతలపూడి సత్యం గారి లేని లోటు పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలు కొనసాగించడమే మన ముందున్నటువంటి కర్తవ్యం అని ఆయన అన్నారు ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ గారు లిక్కి బాలరాజు గారు సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ నర్రా శివరామకృష్ణ వారి కుటుంబ సభ్యులు సత్యం గారి సతీమణి చింతలపూడి భాగ్యలక్ష్మి కుమారుడు నరేష్ వారి సోదరులు చింతలపూడి కృష్ణ పార్టీ మండల కమిటీ సభ్యులు గండమాల భాస్కర్ బచ్చలకూర శ్రీనివాస్ గూని నాగచందర్ నల్లగొపు పుల్లయ్య భూక్యా శంకర్ బాలు వెంకటేశ్వర్లు సోలం నాగరత్నమ్మ గుగులోత్ జగన్ వీర్ల సత్యం వీర్ల మల్లేష్ బాణోత్ జ్యోధిరామ్ చింతల శ్రీను లిక్కి నాగరాజు చిమట వెంకటేష్ ఉగ్గం మూర్తి మద్దెల ప్రసాద్ సట్టు నరసింహారావు సిరిగిరి మురళి బాలు భద్రమ్మ భూక్యా సుగుణ కేసుపాక శ్రీను పాండవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఇల్లందు ఎస్‌హెచ్‌వో సస్పెండ్

**- ఉత్తర్వులను జారీ చేసిన మల్టీ జోన్I ఐజీ చంద్రశేఖర్ రెడ్డి**

కొత్తగూడెం క్రైం, జూన్ 25 – ప్రభాతవార్త:

భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందులకు గాను మల్టీ జోన్1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇందుకు కారణమైన ఇల్లందు సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. పోలీసు అధికారులు గానీ, సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేసారు.

# డ్రగ్స్ వద్దు – భవిషత్తు ముద్దు

**- టూ టౌన్ సీఐ ప్రతాప్ యువతకు పిలుపు**

**- సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో డ్రగ్స్ పై అవగాహన సదస్సు**

రుద్రంపూర్, జూన్ 25 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచనల తో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాల సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రగ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ ప్రతాప్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమైన సందేశం అందించారు. ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించడం సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని చుట్టూ జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి వారిలో అవగాహన పెంచాలి.డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం ఇప్పుడు పల్లెప్రాంతాలకూ విస్తరించిందనీ,వీటి నుంచి యువతను కాపాడుకోవాలి“ అని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణాకు సులభ మార్గాలనీ, విద్యార్థులు,యువత వీటికి బలవుతున్నారనీ,మత్తులో ఉన్న వ్యక్తి తన చర్యల్ని గుర్తించలేని స్థితికి చేరతాడనీ,ఈ అలవాటు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత జీవితానికి దారితీస్తుందని అన్నారు. అంతేకాకుండా సరదా కోసం అయినా డ్రగ్స్ వైపు అడుగు వేయకండనీ,ఇవి కేవలం వ్యక్తిని కాదు, కుటుంబాన్నీ నాశనం చేస్తాయనితెలిపారు. డ్రగ్స్ కి బలైపోకుండా మీ భవిష్యత్తును కాపాడుకోనీ విజేతలుగా ఎదగండి“ అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసులు ముందుగానే తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, ప్రజల్లో విస్తృత అవగాహన పెంచే కార్యక్రమాలు అభినందనీయంగా నిలుస్తున్నాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.



# రాజ్యాంగాన్ని కూని చేసింది ఇందిరాగాంధీ

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 – ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని కూనిచేసిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం యువ మోర్చా ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని పులిపాటి ప్రసాద్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో బైరెడ్డి మాట్లాడుతూ... 1975 సంవత్సరంలో జూన్ 25వ తారీఖున ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని కూని చేసింది రాజకీయ నాయకులను, కార్యకర్తలను, పాత్రికేయులను నిర్బంధించారు పాత్రికే స్వేచ్ఛను హరించి అదేవిధంగా పౌరుల ప్రాథమిక హక్కులను నిలిపివేయడం జరిగిందని



అన్నారు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశ ద్రోహాన్ని పాల్పడిందని ఎందరో జీవితాలను బలిగొన్నదని ఆరోపించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, రెడ్డెం నవీన్ కుమార్, నల్లవెల్లి కవిత, అరుణ, కళావతి, పవన్ కళ్యాణ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలో ఆనాడు ఎమర్జెన్సీ దేశచరిత్రలో చీకటి రోజు

## - ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఏమర్జెన్సీని తలపించేలా మోడీ పాలన

## - అన్నవరపు కనకయ్య

**ములకలపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :**

ఆనాడు కాంగ్రెస్ ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రఘటిత ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి రోజని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... ఆనాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ తీసుకొచ్చి దేశంలో వందలాది మంది ప్రతిపక్ష నాయకులను రాత్రికి రాత్రి అరెస్టు చేసి జైల్లో కుక్కిందని పత్రికల నోరు నొక్కి పత్రికా స్వేచ్ఛ కు భంగం కలిగించిందన్నారు. వందలాది కార్మిక నాయకులను నిర్భదించి జైల్లో పెట్టిందని, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటాలలో సిపిఎం ముందంజలో ఉన్నందున దానినే లక్ష్యంగా చేసుకుని నిరంకుశ తత్వం కొనసాగింపే దేశానికి విస్తరించి ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించిందని అన్నారు. ప్రజలు



ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి సిద్ధమయ్యారన్నారు. 1975 అత్యవసర పరిస్థితి నాటి ప్రతి భయానక ఘట్టం ఇప్పుడు పునరావృతం అవుతుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీని ఎలా వవ్య హరించిందో ఈనాటి బిజెపి ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందన్నారు. అప్పుడు ఎమర్జెన్సీ తో పోరాడి ఎమర్జెన్సీని వెనక్కి నెట్టినట్టే మనం మళ్లీ నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. నేడు మోడీ ప్రభుత్వం లౌకికవాదం, సమైక్యవాదం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం,యొక్క పునాదులను నాశనం చేసే కుట్ర పన్నుతుందన్నారు.అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ ప్రాథమిక హక్కులను లౌకికవాద ప్రజాస్వామ్యాన్ని రక్షణకై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోత్ రావుజ,వూకంటి రవికుమార్, నిమ్మల మధు, అమల, గోపగాని లక్ష్మీ నరసయ్య, బైరు ప్రసాద్, హెమని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోండి

## - ఉద్యానవన పంటలు సాగుచేసి అధికలాభాలు పొందండి

## - పాల్వంచ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఎం.స్రవంతి

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

ఉద్యానవన పంటలపై రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఎం స్రవంతి అన్నారు. బుధవారం చంద్రుగొండ రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యాన శాఖ పథకాల మీద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి యం స్రవంతి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పండ్ల పెంపకం పై హెక్టార్ కు బొప్పాయి సాగుకు రూ 30 వేల రూపాయలు, డ్రాగన్ ఫ్రూట్ పెంపకానికి, రూ 1, 08,000 ఇవ్వడం జరుగుతుందన్నారు అలాగే ప్లాస్టింగ్ మల్చింగ్ వేసుకునే రైతులకు ఒక హెక్టార్ కు రూ 20,000 సబ్సిడీ రూపంలో నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే తీగజాతి కూరగాయల సాగు కోసం శాశ్వత పందిర్ల నిర్మాణానికి ఎకరాకు రూ లక్ష రూపాయలు సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. పూల సాగుకు ప్రభుత్వం బంతిపూలు పండించే రైతులకు హెక్టార్ కి రూ 20,000 చొప్పున నగదు రూపంలో సబ్సిడీ చెల్లించి ప్రోత్సహించబడుతుందన్నారు. యాంత్రిక పరికరాలు ఉద్యాన పంటలు సాగు కోసం పవర్ టిల్లర్ సబ్సిడీ ఎస్ టి ఎస్ సి




మరియు ఉమెన్ రైతులకు రూ లక్ష రూపాయలు, జనరల్ రైతులకి రూ 80, 000 వేలు, పవర్ వీడర్ సబ్సిడీ ఎస్సీ ఎస్టీ ఉమెన్ రైతులకు రూ 75, 000 జనరల్ రైతులకు రూ 60, 000, బ్రస్ కట్టర్స్ సబ్సిడీ ఎస్టీలకు మరియు ఉమెన్ రైతులకు రూ 25,000 జనరల్ రైతులకు రూ 20 వేల రూపాయలు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేర్ ఎస్టి ఉమెన్ రైతులకు రూ పదివేల రూపాయలు, జనరల్ రైతులకు రూ 8000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనితోపాటు సూక్ష్మ నీటి సేద్యం బిందు సేద్యం పరికరాలు ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ బీసీ రైతులకు 90 శాతం, ఓసి ఐదు ఎకరాల వరకు 90 శాతం, పెద్ద రైతులకు 20 శాతం సబ్సిడీ మీద రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు హెక్టార్ కు రూ 10,500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్సిడీకి దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ప్రస్తుత 1బి, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, పాస్ ఫోటో సైజు ఫోటో, జత కలిపి ఉద్యాన అధికారి 8977714126 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోద్రెజ్ నోడల్ అధికారి దుర్గాప్రసాద్ ఫీల్డ్ ఆఫీసర్స్ శ్రీనివాస్ రెడ్డి, రాము, పాల్గొన్నారు.

# పామాయిల్‌లో అంతర్గత పంటలు సాగుచేసి లాభాలు పొందండి

## - ఎంపీడీవో బయ్యారపు అశోక్

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

పామాయిల్ సాగు చేస్తున్న రైతులు పామాయిల్ పంటలు అంతర్ పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బెండలపాడు



గ్రామపంచాయతీలో రైతులు సాగు చేస్తున్న పామాయిల్ పంటను మండల పంచాయతీ అధికారి, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పామాయిల్ పంటలో అంతర పంటలుగా మునగ, కొబ్బరి, కోకోనట్, బాదం, నిమ్మ, జామ, మొక్క, వంటి మొక్కలు వేసుకొని అధిక లాభాలు పొందాలన్నారు. ఈ పంటలు సాగు చేసుకునేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో అంతర్ పంటలు వేసుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ఇదే పథకం కింద గొర్రెల షెడ్లు, మేకల షెడ్లు, పశువుల షెడ్లు, కోళ్ల ఫామ్స్, కూడా ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. అర్హత కలిగిన రైతులు ఉపాధిహామీ పథకం అధికారులకు తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, పంచాయతీ కార్యదర్శి రోహిత్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి, ఫజల్ బక్షి, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, రైతులు, పాల్గొన్నారు.




# ఎంఐఎస్ కో ఆర్డినేటర్‌కు సన్మానం

**పాల్వంచ టౌన్, జూన్ 25 – ప్రభాతవార్త:**



పాల్వంచ మండల రిసోర్స్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రావణి అత్యున్నత చదువుల నిమిత్తం విధులకు రాజీనామా చేసిన సందర్భంగా పాల్వంచ మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. గత రెండేళ్ల క్రితం ఆమె వీధుల్లో జాయిన్ అయ్యి అంకితభావంతో పనిచేసి వెళ్తున్న సందర్భంగా ఎంఆర్‌సీ స్టాఫ్, సమగ్ర శిక్షా ఉద్యోగులు చిరు సన్మానంతో వీడ్కోలు పలకడం జరిగింది. రెండు సంవత్సరాలుగా అంకితభావంతో పని చేస్తూ పాల్వంచ మండలం నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు రిపోర్ట్స్ పంపించడంలో వెనకబడి ఉన్న పాల్వంచ మండలాన్ని ఆమె పట్టుదల, కృషితో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకురావడంలో తను చేసిన కృషి నీ సందర్భంగా అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ సీఆర్పీలు చందు, హాథీరాం, తోటా శ్రీనివాస్, ప్రభాకర్, గంగరాజు, కిషన్, అర్జున్, ఐఆర్పీలు దుర్గ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# పూర్తికాని షాపింగ్ కాంప్లెక్స్

## - కూరగాయల మార్కెట్ వాసుల పరిస్థితిని పట్టించుకోండి సారూ...

**కొత్తగూడెం టౌన్, జూన్ 25 – ప్రభాతవార్త:**

కూలీ లైన్ ప్రాంతంలో గల కూరగాయల మార్కెట్ వాసుల పరిస్థితి చూస్తుంటే ముందుకు పోతే నుయ్యి వెనక్కి పోతే గొయ్యి అనేలా ఉంది వాళ్ళ పరిస్థితి ఉందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు ప్రస్తుతం 50 కుటుంబాలు రోడ్డున పడి నేటికీ 45 రోజులు కావస్తుంది ఈ పరిస్థితి కారణం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారి యంత్రాంగం అలాగే సింగరేణి ఎస్టేట్ అధికారుల బాధ్యతారాహిత్యం, సుమారు గత పది సంవత్సరాల క్రితం ముందు కూలి లైన్ వెల్ఫేర్ సెంటర్, స్కూల్ సెంటర్ అలాగే పాత కోటర్స్ అన్ని ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం కట్టినవి అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న తర్వాత అక్కడి బజార్లో రోడ్లు తోపుడు బండ్లు పెట్టుకొని కూరగాయలు అమ్ముకుంటున్న వాళ్ళందరి విజ్ఞప్తి మేరకు ఆనాటి శాసనసభ్యులు చొరవతో అటు ఖాళీ స్థలంలో తోపుడు బండ్లు పెట్టుకోవడం జరిగింది, జరిగి సుమారు 10 సంవత్సరాలు కావస్తుంది అయితే అప్పటినుండి ఏదో ఒక కారణంగా వాళ్ళు వ్యాపారాలు చేసుకుంటూ అట్లా బ్రతుకుతున్నారు అయితే మళ్లీ ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ఒక సమాచారం ఇవ్వడం జరిగింది ఇప్పుడు మీరు ఉంటున్న స్థలంలో మంచి షాపింగ్ కాంప్లెక్స్ కట్టిస్తానని వారికి చెప్పి వారిని స్థలం ఖాళీ చేయించి ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేయించినారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది, దాని తర్వాత అట్టి నిర్మాణాన్ని సింగరేణి అధికారులు అడ్డుకోవడం జరిగింది, పరిస్థితి ఏందంటే ఇటు రాజకీయ పార్టీ నాయకులు అట్లానే సింగరేణి మరియు కార్పొరేషన్ అధికారులు వీళ్ళందరూ కలిపి అక్కడ ఉన్న చిరు వ్యాపారస్తులు కూరగాయలు అమ్ముకునేటువంటి సుమారు 50 కుటుంబాలు రోడ్డున పడ్డాయి దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు ఈ సమస్యకు పరిష్కారం ఎవరు చూపించాలి అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ గారు దీనిపై సమగ్ర విచారణ జరిపి చిరు వ్యాపారులకు న్యాయం చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ కరీం,స్థానిక వ్యాపారులు నవీన్, లక్ష్మి, చిట్టి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు...

- రైతులకు ఏం న్యాయం చేశారో
- బహిరంగ చర్చకు రావాలి...
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసింది...
- రైతుకు తప్పని తిప్పలు...
- విలేకరుల సమావేశంలో లింగాల, కొండబాల



**చింతకాని ప్రభాతవార్త జూన్ 25:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి రైతులను ,పేదలను, మహిళలను మోసం చేసిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మోసపూరితం మాటలతో ఇబ్బందులు పెడుతుందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో గురుజాల హనుమంతరావు నివాసంలో విలేరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీచిందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా బూటకపు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టి, ఏ ఒక్కరికి పథకాన్ని మంజూరు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముడి పెడుతున్నారని విమర్శించారు. మహిళలకు రూ. 2500 వందలు పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం, రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రైతులకు తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చామని సంబరాలు చేసుకోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో దళితుల కుటుంబాల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు ఉపాధి కల్పన కోసం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవాళ్ళకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం మోసం చేస్తుందన్నారు. మాజీ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు వరకు కూడా 45 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఆనాడు రేవంత్ రెడ్డి బ్యాంకులో రెండు లక్షల వరకు రుణాలు తెచ్చుకోండి మా ప్రభుత్వం రాగానే మాఫీ చేస్తామని అబద్ధాలు చెప్పి ఇప్పుడు 2 లక్షల లోపు రుణాలు మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పడం మోసం చేయడం కాదా అన్నారు. అంతేకాకుండా రైతులకు కేసీఆర్ ఎకరాకు పదివేల రూపాయలు పంటల పెట్టుబడి కోసం రైతుబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎకరాకు 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12000 కే కుదించారు అన్నారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అందవలసిన రైతు భరోసా ను రెండు సీజన్లకు ఎగ్గొట్టిందని, ఒకసారి కేవలం మూడున్నర ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా చెల్లించిందన్నారు. కుంట భూమి ఉండి రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ. ఐదు లక్షలు బీమా చెల్లించిందన్నారు. ప్రభుత్వంలో ఎంత మంది చనిపోయిన బీమా చెల్లించడానికి కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయడం దారుణమన్నారు.రైతులకు ఇచ్చిన వాగ్దానాలను మరిచింది మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను తోడ్పాటు అందించామని సంబరాలు చేసుకుంటున్నారా... మోసాలు చేశామని సంబరాలు చేసుకుంటున్నారా అన్న విషయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, గురజాల హనుమంతరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, గురుజాల కృష్ణయ్య, పువ్వాల వెంకటేశ్వర్లు, ఎండపల్లి జనార్దన్ రావు, తాతా ప్రసాద్,కొల్లి బాబురావు, సామినేని అప్పారావు, బొగ్గరపు రాంబాబు, రాచబంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి

- మధిర రూరల్ సిఐ డి.మధు



**మధిర జూన్ 25 ప్రభాతవార్త :**

యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని మధిర రూరల్ సీఐ డీ.మధు అన్నారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల సందర్భంగామధిర మండలం దెందుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తో కలిసి మాదక ద్రవ్యాలు వాడటం వల్ల జరిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ ,ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని సీఐ అన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తులో తల్లిదండ్రుల కీలక పాత్ర అని పిల్లల ప్రవర్తన నడవడికలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఎస్సై లక్ష్మీ భార్గవి కోరారు. కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా మిరియాల నారాయణ గుప్తా జయంతి

**మధిర జూన్ 25 ప్రభాతవార్త :**

మధిర గాంధీ,బిరుదాంకితులు దేశభక్త మిరియాల నారాయణ గుప్తా జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో మండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో నారాయణ గుప్తా విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధులుగా మధిర ప్రాంతంలో నారాయణ గుప్త నిర్వహించిన పాత్ర చరిత్ర ఫోటోలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన ఆదర్శవంతమైన జీవితం ఈ ప్రాంతంలో పేద బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటునందించిందని, నాటి ఆయన తలదానాలతో ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నేటి యువతకు భవిష్యత్ తరాలకు ఆయన సేవలు గుర్తుగా ఆయన విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కోశాధికారి కుంచం మల్లీశ్వరి, ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. రామనాథం, రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, ఇరుకుళ్ళ లక్ష్మి నరసింహారావు, మిరియాల రుత్విక్ గుప్త,పల్లపోతు ప్రసాదరావు, సముద్రాల లక్ష్మీపతిరావు, కపిలవాయి జగన్మోహన్రావు, కుంచం కృష్ణారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, నాళ్ల గోపాలకృష్ణ, మైలవరపు వీరభద్రరావు, కొల్లా శ్రీనివాసరావు, వేములపల్లి విశ్వనాథం, మిట్టపల్లి పుల్లారావు, కొత్త మాసు వెంకటేశ్వరరావు,, యాసాల రాము, వ్యాసాల శ్యాము,చారు గుండ్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నివాసాల మీదగా ll కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయెుద్దు

- ఏడిఈ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా

**మధిర జూన్ 25 ప్రభాతవార్త :**

గ్రామంలో తమ నివాసాలపై నుండి వేస్తున్న లెవెన్ కె.వి విద్యుత్ లైన్ల ఏర్పాటును తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ గ్రామస్తులు పట్టణంలోని ఏడీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు మందా సైదులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామనికి చెందిన గ్రామస్తులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో కార్యాలయం ఇన్చార్జ్ శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడి కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విద్యుత్ లైను గ్రామం బయట నుండి ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య బడిత్య లాలు అంగడాల అమరయ్య షేక్ లాల్ సాహెబ్ నాగులు మీరా రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఎమర్జెన్సీ పేరుతో ఇందిరాగాంధీ దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసింది

- బిజెపి ప్రభుత్వం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తుంది
- బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట సిపిఎం


**బోనకల్, ప్రభాతవార్త :**



ఆనాడు ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీని అమలు చేస్తే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ ని అమలు చేస్తుందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండిపడ్డారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం జొన్నలగడ్డ సునీత బుధవారం జరిగింది. ఈ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ ఆనాడు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రజలు ఎలా పోరాటం చేశారో ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ ని కొనసాగిస్తున్న బిజెపి నియంత్రత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. సహజంగా దేశంలో మూడు సందర్భాలలో ఎమర్జెన్సీ విధిస్తారని అన్నారు. కానీ ఆనాడు ఇందిరాగాంధీ ఆ మూడు సందర్భాలు లేకపోయినా తన ఆధిపత్యం కోసం 1975లో ఎమర్జెన్సీ ని విధించింది అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ చేయరాని ఘోరాలకు, నేరాలకు పాల్పడిందని విమర్శించారు. కమ్యూనిస్టు నాయకులను నిర్బంధించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చూస్తే చరిత్ర పాఠాలు మరిచిపోయిన వారు మళ్లీ పునరావృతం అయితే బలి కాక తప్పదేమో అనిపిస్తుందనారు. పాకిస్తాన్ సైనిక ప్రభుత్వాన్ని కాపాడేందుకు కోసం అమెరికా జోక్యం చేసుకోకుండా నాడు ఉనికిలో ఉన్న సోవియట్ యూనియన్ కు ఆపగలిగిన పరిస్థితి కూడా కీలకపాత్ర వహించింది అన్నారు. ఎమర్జెన్సీ కాలంలో పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో సిపిఎం అతిపెద్ద ఏకైక పార్టీగా అవతరించిందన్నారు. ఎమర్జెన్సీ కాలంలో చాలావరకు ఇందిరాగాంధీ ప్రత్యర్థులను జైల్లో పెట్టిందన్నారు. పత్రికలపై సెన్సార్ విధించింది అన్నారు. పాత్రికేయులు, కార్యకర్తలను జైలు పాలయ్యారు అన్నారు. ఈలోగా మరోవైపు దేశం ఆర్థిక సవాలను ఎదుర్కొందన్నారు. ఎమర్జెన్సీ విధింపునకు దారి తీసిన రాజకీయ పరిణామాలను పార్లమెంట్లో సిపిఎం నాయకుడు ఏకే గోపాలన్ ఎండగట్టారన్నారు. ఎమర్జెన్సీ అనంతరం కాంగ్రెస్ తో సహా ఇందిరాగాంధీ రాజకీయ ఓటమిని ఎవరూ ఆపలేకపోయారన్నారు. 18 మాసాల ఎమర్జెన్సీ కాలం సమకాలిన భారతదేశ చరిత్రలో ఒక దారుణమైన అపశృతిగా ప్రజాస్వామ్యాన్ని విచ్చనం చేసిన వికృత చర్యగా నిలిచిపోయిందన్నారు. 1977 లోకసభ ఎన్నికల్లో వివిధ శక్తుల విస్మృత కలయిక దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధించగలిగిందన్నారు. 50 ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే ఎమర్జెన్సీ అనేది భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన తొలి ప్రధాన దాడిగా కనిపిస్తుంది అన్నారు. ప్రస్తుతం చూస్తే ప్రజాస్వామ్యంపై రాజ్యాంగ సూత్రాలపై బిజెపి ప్రభుత్వం దాడి మరింత ప్రమాదకరమైందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి చేస్తున్న దాడి ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక, న్యాయబద్ధమైన సంస్థలపై జరుగుతున్న దాడిగా భావించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు బంధం శ్రీనివాసరావు తెల్లాకుల శ్రీనివాసరావు దొండపాటీ సత్యనారాయణ, కొమ్మినేని నాగేశ్వరరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు, కూచిపూడి మురళీకృష్ణ, నల్లమోతు వాణి, పెద్ద పోలు కోటేశ్వరరావు నిమ్మల రామారావు, చిట్టిమోదు నాగేశ్వరరావు, కేతినేని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టను కబ్జా చేసిన మంత్రికి స్వయాన బావ

**-అడ్డంగా ఉన్న హరితహారం చెట్లను జెసిపి తో తొలగింపు**
**-మంత్రికి, బావ కావడంతో భయపడుతున్న అధికారులు**
**-మండలంలో మంత్రికి చెడ్డ పేరు తెస్తున్న సొంత బావ బామ్మర్దులు కావటం బాధాకరం**
**-జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ. ఎఫెక్ట్ పడుతుందని ఆందోళన చెందుతున్న అధికార పార్టీ ముఖ్య నాయకులు**





చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలం అయ్యన్న పాలెం గ్రామం లో ఉన్న గంటల వీరయ్య కుంట చెరువు పై రాష్ట్ర మంత్రి, బావ కన్ను పడింది మంత్రి అండ బలముతో బుధవారం పట్టపగలే ఆ చెరువు కట్టపై ఉన్న హరితహారం చెట్లను జెసిపి తో వేళ్ళతో సహా తొలగించి చెరువు కట్టని సైతం ధ్వంసం చేస్తున్న ఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం చంద్రుగొండ స్థానిక తవసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరములో ఉన్న జాతీయ రహదారి ప్రక్కన ఉ న్న గంటల వీరయ్య చెరువు కట్టను రాష్ట్ర మంత్రి స్వయాన బావ ... బుధవారం చెరువు కట్టను కబ్జా చేసే అందుకు జెసిపి తో పెద్దపెద్ద తంగేడి వృక్షాలను సైతం వేళ్ళతో తొలగించడమే కాకుండా చెరువు కట్ట కింద భాగమును ధ్వంసం చెయ్యడంతో పాటు ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం చెరువు కట్టపై పూజలందుకుంటున్న అమ్మవారి కి వేస్తున్న షెడ్ పైపులను తొలగించినట్లు తెలుస్తుంది ఇదేదో మండలంలో మారుమూల గ్రామాలలో జరిగింది అనుకుంటే పప్పులో కాలేసినట్టే చంద్రుగొండ ప్రధాన జాతీయ రహదారి వెంట ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరం . నిత్యం అధికారులు తిరుగుతున్న ప్రాంతంలో జరగడం అటువైపు అధికారులు కన్నెత్తు చూడకపోవడం గ్రామస్తులు ఆయకట్టు రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మంత్రి సొంత బావ బామ్మర్దులు మంత్రి అండదండలతో మండల కేంద్రంలోని అందర్నీ పలు పలు విధాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఇప్పుడు నేరుగా చెరువు భూముల ను ఆక్రమించుకునే అందుకు మంత్రి బావ చేస్తుంటే..... ఇక బావమరిది నేనేమి తక్కువేమీ కాదంటూ...... ఊరులో ఎప్పుడో ఇళ్ల స్థలాలు కొని ఇల్లు కట్టుకుంటున్న వారిని ఈ భూమి మాది అంటూ కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బందులకు గురి చేయడం చూస్తే మంత్రి అండదండలు ఉండబట్టే బావ బావమరిది చెలరేగి పోతున్నారు ఆయా కట్ట రైతులు తెలిపారు. ఒకప్పుడు మంత్రికి మండలంలో మంచి పేరు ఉన్నది అన్నమాట ఎంత నిజమో..... బావ బామ్మర్దుల వల్ల ఇప్పుడు అంత కు ఎక్కువ చెడ్డ పేరు తెస్తున్నారు అని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు . సామాన్యుడు చిన్న ముక్కని నరికితేనే నాన్న రభస చేస్తున్న సంబంధిత అధికారులు ఇప్పుడు ఎక్కడికి పోయినారు.... పట్టపగలే హరితహారం చెట్లను నరికి రంపాలతో ముక్కలు ముక్కలు చేసిన పట్టించుకోవడం ఎనక ఎవరి హస్తమున్నది అనేది చెప్పనక్కర్లేదు అనుకుంటా గ్రామంలో పట్టపగులే ఇదంతపిజరుగుతున్న అధికారులు గానీ ప్రజాప్రతినిధులు కానీ మాట్లాడకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి మండలంలో మొన్న పర్యటించిన మంత్రి అందరి సమక్షంలో ఓ అధికారిని పిలిసి వీరు మా బావ బామ్మర్దులు వీరు చెప్పిన పని మీరు చేయాలని ఆదేశించడంతో బరితెగించిన బావ . ప్రభుత్వ భూములు, ఆక్రమించుకుని ప్రయత్నంతో పాటు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు అంటే, మండల ప్రజలే కాదు అధికార పార్టీ నాయకులు సైతం బహిరంగంగా మంత్రి ఓ అధికారిని పిలిచి ఆదేశించడం జీర్ణించుకోలేకపోతున్నారు ఇట్లనే కొనసాగితే మరి కొద్ది రోజుల్లో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని అధికార పార్టీ ముఖ్య నాయకులు కొందరు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది దీన్ని ఆ పార్టీ నాయకులు కొందరు బహిరంగంగా ఖండించ లేక పోయిన దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పలువురు అధికార పార్టీ నాయకులు ప్రభాతవార్తకు తెలిపారు ఇకపోతే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

**ఇదే విషయంపై ఎంపీడీవో అశోక్ ను వివరణ కోరగా**

చెరువు కట్టపై వేసిన తంగేడు 14 చెట్లను ధ్వంసం చేసిన మాట వాస్తవమే అన్నారు ఈ విషయం ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాం అన్నారు అదే విధంగా చెరువు కట్ట కింద భాగమును ధ్వంసం పై సంబంధిత ఇరిగేషన్ అధికారుల కు సమాచారం ఇచ్చాను అన్నారు





# స్నేహమంటే ఇదేరా ..!

**-ఆపత్కాలంలో స్నేహితుడి కుటుంబానికి చేయూత**
**-పలువురికి ఆదర్శప్రాయం ... ఈ మిత్రబృందం**

భద్రాచలం, ప్రభాతవార్త :

గతంలో అందరూ కలిసి చదువుకుని ఆడుతూ పాడుతూ తమ మధ్య తిరిగిన చిన్ననాటి స్నేహితుడు ...! ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు...! ఆ స్నేహితుడికి నివాళులు అర్పించడానికి అందరూ ఒక్కచోట కలిసారు...! నివాళులు అర్పించడమే కాదు ... బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలిచారు...! వీరి చేసిన పనికి పలువురు భలా ... స్నేహమంటే ఇదేరా ..! అంటూ కొనియాడారు. వివరాలలోకి వెళితే ...

చర్ల మండలం సత్యనారాయణపురంలోని శ్రీసీతారామచంద్ర హై స్కూల్ నందు 1985లో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థుల్లో ఇటీవల లంక నాగేశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. దీంతో తమతో కలిసి చదువుకున్న స్నేహితుడిని కడసారి చూసేందుకు ఆ స్నేహితుల ందరూ హాజరయ్యారు. స్నేహితుని కుటుంబానికి ఏదో ఒక్కటి చేయాలనే సంకల్పంతో తలా కొంత వేసుకుని రూ.45,500ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మిత్రబృంద సభ్యులు మాట్లాడుతూ ... నాటి గురువులు మాకు నేర్పిన సంస్కరమే నేడు ఈ సహాయం చేయడానికి నాంది అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు అందరూ కలిసి ఆదుకోవాలని ఆనాడే మా గురువులు మాకు నేర్పిం చారని తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ... దగ్గరి బంధువులు చనిపోతేనే కనీసం కడసారి చూసేందుకు రాని ఈ రోజుల్లో ఎప్పుడో చిన్న తనంలో కలిసి చదువుకున్న విషయాన్ని గుర్తుంచుకోవడం ... దానిని నెమరవేసుకుని చింతించడం ... తక్షణమే స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి స్నేహితులు ఎంతో మందికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటి క్లాస్ లీడర్ గౌతు, శ్యాంసుందర్, సీతారామరాజు, కలగల రామకృష్ణ, రామచంద్రరావు, ప్రేమకుమారి, రమణ, పద్మ, అచ్యుతా రామారావు, రాజేంద్రకుమార్, సత్యనారాయణ, విజయరావు తదితరులు పాల్గొన్నారు.



# వార్తా కథనానికి స్పందన

**- దుప్పి మాంసం కేసుపై ఇంటిలిజెన్స్ ఆరా**
**- బయటపడనున్న అసలు దోషులు..?**

లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 – ప్రభాతవార్త:




దుప్పిమాంసం విక్రయ కేసులో సంబంధిత అధికారులు రూ.2 లక్షలు తీసుకొని కేసును క్లోజ్ చేశారనే విషయాలపై వార్తా పత్రికలో ప్రచురితమైన "దుప్పి మాంసం 2 లక్షలు" అనే కథనానికి ఇంటిలిజెన్స్ అదికారులు స్పందించారు. ఈ విషయంపై ఇంటిలిజెన్స్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అసలు దుప్పి మాంసం విక్రయించిన వారు, కొనుగోలు చేసిన వారు, ఈ విషయంపై విచారణ జరిపి ల్యాబ్‌కు పంపిస్తామని చెప్పి వారి వద్ద నుంచి రూ.2 లక్షలు తీసుకున్న విషయంలో అసలు దోషులు ఎవరనేది నిగ్గు తేల్చనున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఆరు నెలలుగా ఈ కేసు విచారణ కొనసాగుతుందని, దీనిపై ఆధారాలతో ఎవరు ఫిర్యాదు చేయలేదని స్వయానా జిల్లా అటవీశాఖ అధికారే చెప్పడం... ఆరు నెలల కిందటి కేసు అయినా కానీ ఈ విషయంపై చర్చ జరుగుతూనే ఉంది. అయితే ఇంటిలిజెన్స్ విచారణలో అయినా అసలు దోషులు బయట పడతారా... ఈ కేసులో రూ.2 లక్షలు లంచం తీసుకొని క్లోజ్ చేయడానికి కారణాలు ఏమిటి.? అధికారులు స్వాధీనం చేసుకున్న దుప్పి మాంసం ల్యాబ్‌కు పంపించారా..? మధ్యలో వారే అమ్ముకున్నారా.? లేదా ఆ మాంసాన్ని తినేశారా..? అనే కోణాల్లో ఇంటిలిజెన్స్ విచారణ జరుగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా కానీ ఇంటిలిజెన్స్ విచారణలో అయినా అసలు దోషులు బయటపడతారని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# డయేరియా నివారణపై జిల్లా ఇంటర్ సెక్టోరల్ కోఆర్డినేషన్ టాస్క్ ఫోర్స్ సమావేశం

**- పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జూన్ 25 – ప్రభాతవార్త:

డయేరియా నివారణపై జిల్లా ఇంటర్ సెక్టోరల్ కోఆర్డినేషన్ టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అధ్యక్షతన జిల్లా ఇంటర్ సెక్టోరల్ కోఆర్డినేషన్ టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అతిసార నివారణ చర్యలను బలోపేతం చేయడం. సమాజ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ పాల్గొన్న వారిని స్వాగతించారు. అతిసారంతో సంబంధం ఉన్న ఆరోగ్య ప్రమాదాలపై సమావేశానికి వివరించారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి అవగాహన పెంచడం మరియు చురుకైన చర్యలు తీసుకోవాల్సి న అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.సమావేశంలో ప్రసంగించిన జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలల్లో ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), జింక్ కార్నర్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు కాలుష్యాన్ని నివారించడానికి నీటి వనరులలో లీకేజీలను వెంటనే మరమ్మతు చేయడం అత్యవసరమని కూడా ఆయన హైలైట్ చేశారు. అంటువ్యాధులను నివారించడంలో చేతుల పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన చేతులు కడుక్కోవడం నేర్పించే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నొక్కి చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. విద్యా చందన, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, డాక్టర్ రవి బాబు (డిసిహెచ్ఎస్), డాక్టర్ ఎస్. జయలక్ష్మి (డివై డిఎం హెచ్ఓ, కొత్తగూడెం), డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ యు. తేజశ్రీ , డాక్టర్ కోరా శ్రీ యాదవ్, సిహెచ్ఓ శ్రీ నాగబుష్ణం పాల్గొన్నారు.



# వరద విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి**

**నీటి వనరుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలి**

**జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో విపత్తుల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, జూన్ 25, ప్రభాత వార్త : వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో బుధవారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. గతంలో ముంపునకు గురైన ప్రతి హ్యాబిటేషన్ ఇంటిలో ప్రజలను మరోసారి వరదలు వస్తే ఎక్కడికి తరలిస్తామనే మైక్రో లెవల్ ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా సమీపంలో రిహాబిలిటేషన్ సెంటర్ లను గుర్తించి, అక్కడ అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించాలని, పునరావాస కేంద్రాల సమాచారం ముందుగానే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందించాలని, వరద రాగానే ఆ కేంద్రాలకు వెళ్లేలా ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు నమోదు చేసుకొని సత్వరమే పరిష్కరించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వరదల గురించి ముందుగానే మనకు సమాచారం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉన్న నీటి వనరులను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో, నీటి వనరులకు సమీప ప్రాంతాల్లో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు అందుబాటులో ఉంచాలని, గజ ఈతగాళ్ళ ను పంపే విధంగా జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు. 300 మంది ఆపద మిత్రల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని, విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల నిర్వహణ, అక్కడ ప్రజలకు అవసరమైన ఆహార సరఫరా, మెడికల్ క్యాంపు ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు మున్సిపల్, స్థానిక సంస్థల ద్వారా ప్లానింగ్ చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలో ఉన్న మున్సిపాల్టీలలో వాటర్ లాగింగ్ లేకుండా అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితుల సమాచారం అధికారుల నుంచి వెంటనే తనకు అందాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ముందు జాగ్రత్త చర్యలు చాలా అవసరమని అన్నారు. లో తట్టు ప్రాంతాల స్థానిక నాయకులతో సమన్వయంతో ఉండాలని, ప్రజలలో అనవసర ఆందోళన సృష్టించవద్దని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లోనీ రోడ్డు గుంతలు పూడ్చివేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో పునరావాస కేంద్రాలలో ప్రజలను తరలించినప్పుడు వారికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం శుచికరంగా తయారు చేయాలి**

**మందుల కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి**

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం, జూన్ 25, ప్రభాత వార్త: మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని, ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.




## డ్రగ్స్ తీసుకుంటున్నా విక్రయిస్తున్నా ప్రమాదమే

**సబ్ డివిజన్ ఏసీపి రమణమూర్తి**



క్రైమ్ ఖమ్మం జూన్ 25 ప్రభాత వార్త : పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా డ్రగ్స్ తీసుకుంటున్న విక్రయిస్తున్న ప్రమాదమేనని ఖమ్మం ఎసిపి, ఎస్వి రమణమూర్తి హెచ్చరించారు, బుధవారం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ ఎఫ్ సి స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కలిగే నష్టాలను వివరించారు, యువత మత్తు పదార్థాలకు అల వాటు పడి డ్రగ్స్ ఒకసారి వాడిన వ్యసనంగా మారే ప్రమాదం ఉందని సూచించారు, డ్రగ్స్ లేవు అని యూత్ సోషల్ స్టేటస్ ఫ్యాషన్ గా ఎంచుకోవడం దురదృష్టకరమని దీనివల్ల విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించుకోవాలన్నారు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు, తెలిసి చేసిన తెలియక చేసిన తప్పిదాన్ని దాచిపెట్టవద్దని ఎక్కడైనా డ్రగ్స్ క్రవిక్రయాలు జరుగుతున్న సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు, ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచన సలహాలు చేశారు, ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ స్కూల్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు

## అప్రకటిత ఎమర్జెన్సీ అత్యంత ప్రమాదం

**ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టు తెలకపల్లి రవి**




ఖమ్మం, జూన్25, ప్రభాత వార్త : ప్రస్తుతం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టు తెలకపల్లి రవి అన్నారు. ప్రకటిత ఎమర్జెన్సీ కంటే అప్రకటిత ఎమర్జెన్సీ అత్యంత ప్రమాదకరమన్నారు. నాటి ఎమర్జెన్సీని వ్యతిరేకించిన ఏకైక పార్టీ సీపీఐ (ఎం) అని చెప్పారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన మంచికంటి మీటింగ్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన ఖిఎమర్జెన్సీకి 50 ఏళ్లు (1975) నేటి నయా ఫాసిస్ట్ ప్రమాదం ఖినేటి ప్రజాస్వామ్యం సవాళ్లుఖి ఖి సెమినార్ లో రవి మాట్లాడారు. ఎమర్జెన్సీ పరిస్థితులను వక్రీకరించి బీజేపీ అనుకూల ప్రచారం చేసుకోవటం దుర్మార్గమన్నారు. ఇందిర అంటే ఇండియా అంటేనే వ్యతిరేకించిన పరిస్థితి నుంచి మోడీ విశ్వగురు అని ప్రచారం చేసుకునే దాకా వెళ్లామన్నారు. మీడియా మోడియాలా మారిందన్నారు. భారత రాజ్యాంగం తీవ్ర స్థాయిలో అణచి వేయబడుతుందన్నారు. ప్రబీర్ పుర్కాయస్థను అప్పుడు అంతర్గత దేశభద్రత కింద అరెస్టు చేస్తే ఇప్పుడు దేశద్రోహం కింద జైల్లో ఉంచటం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగ సూత్రాలపై ప్రస్తుత దాడి మరింత ప్రమాదకరమైందన్నారు. నిరంకుశత్వం వ్యవస్థీకృతం కావడానికి ఇది దారితీసిందన్నారు. ప్రస్తుత సవాళ్లను అధిగమించటం సాధ్యమే అవుతుందన్నారు. వాజ్ పేయి రెండుసార్లు, మోడీ అధికారంలో ఉన్నారంటే చంద్రబాబు బలపరిచారు కాబట్టే అన్నారు. ఇష్టానుసారం ఆర్థిక నిర్ణయాలు చేయటం కార్పొరేట్ ప్రాబల్యం పెరగటాన్ని సూచిస్తున్నాయన్నారు.

**బీజేపీది అప్రకటిత ఎమర్జెన్సీ: పోతినేని సుదర్శన్**

సీపీఐ ఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు కాంగ్రెస్ పాలకులు ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారని, ప్రస్తుతం బీజేపీ అదే ధోరణితో వ్యవహరిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు ఎలా పోరాటం చేశారో.. అదేవిధంగా నేడు బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రం, మాదినేని రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, బండి పద్మ , సీనియర్ నాయకులు ఏం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీఅండ్‌పీ) కొప్పుల వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 ః





వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ సంస్థలకు బొగ్గు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆయన పీకేఓసీ-2, పీకేఓసీ-4, మణుగూరు ఓసీగనుల సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పతినత ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కేసీహెచ్‌పీ, జియోథర్మల్ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాకు 2025-26 సంవత్సరానికిగానే సంస్థ నిర్ధేశించిన 115లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంను సాధించాలని, అందుకు అవసరమైన అన్ని రకాల వనరులను సింగరేణి సంస్థ అందజేస్తుందన్నారు. ముఖ్యంగా యాంత్రిక శక్తిని సద్వినియోగం చేసుకుని అధికోత్పత్తి సాధించాలన్నారు. వర్షాలకు బుగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఏరియాకు అవసరమైన మోటర్లు సిద్దం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(కేసీహెచ్‌పీ) మధన్‌నాయక్, పీకేఓసీ-2.4, మణుగూరు ఓసీల మేనేజర్లు సురేష్‌కుమార్, రమణారెడ్డి, భైరెడ్డి వెంకటేశ్వర్లు, నాగరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు

కరకగూడెం, ప్రభాతవార్త:



మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇర్ప నాగేంద్రబాబు తల్లి ఇర్ప లక్ష్మి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది.విషయం తెలుసుకున్న తన కరకగూడెం(చిరుమల్ల)గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాల పదో తరగతి 2019 2020బ్యాచ్ కి చెందిన విద్యార్థులు నాగేంద్రబాబు కుటుంబాన్నీ పరామర్శించి,రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ... చిన్న వయసులో మిత్రుడి తల్లి కోల్పోవడం బాధాకరమన్నారు.తన స్నేహితుడు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని బాల్యమిత్రులు తెలిపారు.అదే విధంగా తమ గ్రామ క్రీడాకారులు కూడా రూ.3500 అందజేశారు.

# పరిశ్రమల స్థాపన తోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుంది...

**- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ నమోదుకు చర్యలు చేపట్టాలి..**

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలి...**

**- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, జూన్ 25 – ప్రభాతవార్త:




పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవుత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి టీజీ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావే శాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు అని అన్నారు. వారికి అన్ని రకాల అర్హతలు ఉంటే త్వరితగతిన స్థాపనకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా టీజీ ఐపాస్, టీప్రైడ్, పీఎం ఈజిపి, పీఎం ఎఫ్‌ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డిఆర్డిఏ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీజీ ఐపాస్ కింద పరిశ్రమలకు కావలసిన వివిధ రకాల అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి సురక్ష బీమా వయోజన మరియు జీవనజ్యోతి బీమా యోజన పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకల తయారీ తో షెడ్యూల్ నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ మరియు మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వారికి ఏ రంగంలో శిక్షణ అవసరము తెలుసుకొని ఆ రంగంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో బయోచార్, ఏబిసిడి డ్రైవ్ లు పై అవగాహన కల్పించాలన్నారు. ఐ టి ఐ లు, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు నవ లిమిటెడ్ వారు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకలతో వర్క్ షెడ్లు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జిల్లాలోని ఐటిఐ విద్యను చదువుతున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. స్కిల్ సెంటర్ ల ద్వారా జిల్లా వ్యాప్తంగా యువతకు వ్యవసాయ రంగ పరిశ్రమల పై శిక్షణా తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ (డి. ఈ. ఈ. టి ) ఈ యాప్ లో నమోదు అవ్వడం ద్వారా విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలను అర్హత ప్రకారం ప్రైవేటు రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ ఉపాధి కోర్సులను చదివిన విద్యార్థులు డి ఈ ఈ టి లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. విద్యార్థులందరూ దీనిలో నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖ ఏడి రమేష్, మైనింగ్ ఏడి దినేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# యాజమాన్యాల ప్రయోజనాలకే లేబర్‌కోడ్‌లు

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25:




కేంద్రప్రభుత్వం యాజమాన్యాల ప్రయోజనాలు, రక్షణకే లేబర్‌కోడ్‌లను ప్రవేశపెడుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహిచిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. యాజమాన్యాలకు లాభాల కోసం కార్మికవర్గాన్ని బీజేపీ ప్రభుత్వం బలిపీఠం ఎక్కిస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన 4లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట ఉరితాళ్లని పేర్కొన్నారు. వచ్చే నెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం మణుగూరు ఏరియా సింగరేణి కార్మికులలతో పాటు అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీనివాసరావు, సత్రపల్లి సాంబశివరావు, హేమలత, సదానందం, శైలజ, అరుణ, సారిక, పల్లపు నాగేశ్వరరావు, రవి, సాంభయ్య, సతీష్, కిషన్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన కరపత్రాలు ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 ః



ఈ నెల 26న హైదరాబాద్‌లో జరగనున్న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మణుగూరులో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నిర్మల, గుగులోత్ రమేష్, ఇస్లావత్ ద్వాలి, గుగులోత్ రవికుమార్, కవిత, కోటియా, బానోత్ శాంతి, భూక్యా నాగేశ్వరరావు, రాము,రోజా, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీపీఐ మహాసభలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 ః

ఈ నెల 26న ఉదయం 10 గంటలకు మణుగూరు మండల, పట్టణ 21 సీపీఐ మహాసభలను స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఈ మహాసభలకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, యూనియన్ల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తరలిరావాలని ఆపార్టీ మణుగూరు పట్టణ కన్వీనర్ దుర్గ్యాల సుధాకర్ కోరారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, జిల్లా కార్యదర్శి ఎసకే సాబీర్‌పాషాలు హాజరవుతారని ఆయన తెలిపారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు**

**- సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం**

**- పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం క్రైం, జూన్ 25 – ప్రభాతవార్త:

యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డ నందు గల ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,సుజాత నగర్ ఎస్సై రమాదేవి మరియు కళాశాల ఛైర్మన్ అరికెల భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.






# ఇల్లెందు వార్త




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందు సిఐ సస్పెండ్..

**- ఉత్తర్వులు జారీ చేసిన ఐజీ..**



ఇల్లందుటౌన్, జూన్ 25, ప్రభాతవార్త:

ఇల్లందు సిఐ గా పని చేస్తున్న బత్తుల సత్యనారాయణ ను మల్టీ జోన్1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో సిఐ దురుసుగా ప్రవర్తించి, వారి హక్కులకు భంగం కలిగించినందుకు సస్పెండ్ చేయడం జరిగింది. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం తెలిపింది.

## కారులో మంటలు

ములకలపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :



కారు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించిన సంఘటన మండల పరిధిలోని మాధారం గ్రామశివారులో బుధవారం చోటుచేసుకుంది సకాలంలో స్థానికులు నీళ్ల తీసుకువచ్చి మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. వరంగల్కు చెందిన డేవిడ్ కుటుంబసభ్యులతో కలిసి కారులో అమలాపురం వెళుతున్నాడు. ములకలపల్లి మండలం మాధారం గ్రామశివారులోకి రాగానే కారు అదుపుతప్పి తాటిమొద్దుకు ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు ఇంజన్కు బలంగా గుద్దుకోవడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా వారితో పాటు ఉన్న స్థానికులు కూడా మంటలు ఆర్పేందుకు సమీపంలో నీళ్ల తెచ్చి అదుపుచేయడంతో ప్రమాదం తప్పింది. ఆ తర్వాత కొత్తగూడెం నుంచి ఫైరింజన్ అక్కడకు చేరుకోవడంతో పూర్తిగా మంటలను అదుపులోకి తెచ్చారు.

## రాజకీయ దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలి -సీపీయం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని చెప్పి కొందరు రాజకీయ దళారులు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని వివిధ పత్రికల్లో వస్తున్న కథనాలపై ప్రభుత్వం అధికారులు స్పందించి తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఒక ప్రకటన విడుదల చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి కొందరి వద్ద లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోందని అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని, డబ్బులు గుంజిన రాజకీయ దళారులు డబ్బులు ఇచ్చిన వారిని ఎవరికైనా చెబితే మీ అంతు చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రచారం జరుగుతోందన్నారు.పాపం ఇల్లు వస్తుందనే ఆశతో డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఎవరికి చెప్పుకోలేక ఇచ్చిన డబ్బులు తిరిగి రాక ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు,రాజీవ్ యువ వికాస్ రుణాలు మంజూరులోనూ వీటితోపాటు రేషన్ కార్డు పింఛన్లు ఇప్పిస్తామని ఈ రాజకీయ దళారులు చేతివాటం చూపుతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు, ప్రభుత్వం వీటిపై పూర్తి విచారణ చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


## నేటి నుంచి సీపీయం రాజకీయ శిక్షణ తరగతులు

సారపాక, ప్రభాతవార్త :

నేటి, రేపు బూర్గంపాడు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు బూర్గంపాడు మండల కేంద్రంలో జరుగనున్నాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. జూన్ 26, 27న దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజకీయ చైతన్య క్లాసులు పాఠం చెప్పే టీచర్స్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అని, పార్టీ నిర్మాణం పని పద్ధతులపై జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీను, ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న మతోన్మాద క్లాసు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి వివరిస్తారని తెలిపారు.కావున పార్టీ శ్రేణులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రక్తదానం చేసిన విద్యుత్‌శాఖ ఏఈ బుజ్జికన్నయ్య

కొత్తగూడెం, జూన్ 25 – ప్రభాతవార్త:



తన కుమార్తె అభిజ్ఞశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ బొమ్మనపల్లి ఏఈగా విధులు నిర్వహిస్తున్న బుజ్జికన్నయ్య బుధవారం రక్తదానం చేశారు. ఈ రక్తదానం 35వ సారి ఇవ్వడం జరిగింది. ఒక సేవా సంస్థను 25 ఏళ్లుగా నడుపుతూ తన తండ్రి పేరు మీద సేవా సంస్థను నడుపుతూ రక్తదానం చేయండి... అని పిలుపునిస్తూ ముందుకు పోతునర్నారు. పిల్లల పుట్టినరోజును గొప్ప పండుగగా భావించి ప్రతీ సంవత్సరం మూడు, లేదా నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తి అవుతున్నారు. పిండిపోలు రామయ్య సేవా సంస్థ ద్వారా రక్తదాన శిబిరాలు రానున్న రోజుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

## చాతకొండ బెటాలియన్‌ను సందర్శించిన బెటాలియన్స్ డీఐజీ

లక్ష్మీదేవిపల్లి, జూన్ 25 – ప్రభాతవార్త:



మండలంలోని 6వ బెటాలియన్ ఛాతకొండను బెటాలియన్స్ డీఐజీ సి.సన్నీ వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించడం జరిగింది, బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి వారికి గౌరవ వందనంగా మైదానము నందు కవాతు నిర్వహించడం జరిగించి. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ... బెటాలియన్ పోలీసు విధి, విధానాల గురించి మరోసారి గుర్తు చేయడం జరిగింది, తదనంతరం బెటాలియన్ డీఐజీ పర్యావరణాన్ని పరిరక్షించుట కోసం మొక్కలు నాటడం జరిగింది,అనంతరం బెటాలియన్ ఆఫీసు రికార్డ్స్ తనిఖీ చేసి, అనంతరం శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారం తో ఉచిత కంటి పరీక్ష శిబిరం ను ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు, హెచ్ అబ్దుల్ రషీద్, ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అందని ద్రాక్షగా పశువైద్యం..!!

- ఇష్టారాజ్యంగా విధులకు హాజరు..
- సమయపాలనకు తూట్లు..
- ఎవరు ఎప్పుడు ఎక్కడుంటారో తెలియని స్థితి
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ఇబ్బంది పడుతున్న ఆయా గ్రామాల రైతులు
- రోజులో కనీసం రెండు గంటలు కూడా
- విధినిర్వహణలో ఉండని వైనం
- ఉదయం వచ్చేది 10 గంటలకు.. 12:30 వరకు క్లోజ్
- ఫోన్ చేసి అడిగితే పర్మీషన్‌తోనే వెళ్లామంటూ సమాధానం







**కూసుమంచి, జూన్ 25 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలో మూగజీవాల రోదన ఎవరికీ వినిపించడంలేదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ఉండాల్సిన పశు వైద్యాధికారులు మధ్యాహ్నం అయిందంటే చాలు..ఆసుపత్రికి తాళం వేసి వెళ్ళిపోతున్నారు. పశువైద్య సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో రైతులు, గొర్రెల పెంపకందారులు, కోళ్ల ఫారంనిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జీతమే జీవితం అని కొందరు విధులకు హాజరవుతుంటే...వచ్చామా...వెళ్లామా...జీతం తీసుకున్నామా.. అనే తీరుతో కొందరు వ్యవహరిస్తున్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రం పరిధిలో గట్టుసింగారం, జక్కేపల్లి, ఈశ్వరమాధారం, పాలేరు సెంటర్లలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్ల పరిధిలో విధులు నిర్వహించే సిబ్బంది కొందరు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే, మరి కొందరు యథా రాజా...తథా ప్రజా అన్న రీతిగా విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ పని తాము కానిచ్చుకుంటూ ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారు. విధులలో ఉండేది రోజులో రెండు లేదా మూడు గంటలు మాత్రమే ఉంటూ, తమ సొంత పనుల కోసం వైద్యాధికారికి కనీసం సమాచారం ఇస్తే ఇచ్చి, లేకపోతే తమ ఇష్టారాజ్యంగా ఆసుపత్రికి తాళాలు వేసి, గేట్లు మూసి వెళుతున్నారు. తమ పశువుల వైద్యం కోసం వచ్చి గేటు తాళం వేసి ఉండడంతో.. స్థానికులు వెనుదిరిగి నిరాశగా ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సమయపాలన పాటించకుండా పశు వైద్యాధికారులు ప్రతినిత్యం ఉదయం గంట లేటు, సాయంత్రం గంట సమయం ముందే ఆసుపత్రి మూసి..గేటుకు తాళం వేసి వెళుతున్నారని ఆయా గ్రామాలకు చెందిన రైతులు వాపోయారు. మంత్రి మాటపెడచెవిన పెడుతున్న వైనం..రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని ప్రధాన మండలం కూసుమంచి. మంత్రి అనేక సందర్భాలలో అధికారుల సమావేశాలు నిర్వహించి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా విధులు నిర్వహించాలని తనదైన శైలిలో మందలించినా, కూసుమంచి పశువైద్య విభాగంలో విధులు నిర్వహించే సిబ్బంది మాత్రం మంత్రి చెబితే...చేయాలా..? అన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తున్న సిబ్బంది తీరుపై సమగ్రమైన విచారణ చేపట్టి, ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్న పశువైద్య సిబ్బందితీరుపై జిల్లా పశువైద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండలంలో పశుపెంపకందారులు కోరుతున్నారు.




## ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూన్ 25 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మందలపల్లిలో బుధవారం జరిగిన ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. 2బెబిల్ మిషన్ చర్చి ప్రార్ధనా మందిరంలో జరిగిన కార్యక్రమానికి సంఘస్థుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జారె క్రైస్తవుల ఐక్యత ఆధ్యాత్మిక సేవల ప్రాధాన్యత గురించి మాట్లాడి చక్కని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా జారె క్రైస్తవ సోదరులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, పాస్టర్స్ సంఘ అధ్యక్షులు, ఎస్ఐ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్ మృతి

- సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 25 – ప్రభాతవార్త:**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషన్ నాయక్ బుధవారం అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ మండలం పరిధి పాండురంగపురం లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు.ఆయన కుమార్తె డాక్టర్ బిందు పల్లవి తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కిషన్ నాయక్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

- "పాత పాల్వంచ నివాసి గోలి వీరారెడ్డి దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల"

పాత పాల్వంచ గడియ కట్ట నివాసి గోలి వీరారెడ్డి ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశదిన కర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు ెంకటరెడ్డి , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పాకలపాటి రోశయ్య చౌదరి, మైనేని వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్తల లాభాల కోసమే 4 లేబర్ కోడ్‌లు

- మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్

**అశ్వారావుపేట రూరల్, జూన్ 25 ప్రభాతవార్త:**



పారిశ్రామిక వేత్తల లాభాలు కోసమే కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. జ్యులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఇఓకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మిక వర్గం ఆందోళన చేస్తుంటే అవి పట్టించుకోకుండా కోరలు లేని లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మిక వర్గానికి ఉన్న హక్కులను కాలురాసే విధంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసే స్కీం వర్కర్స్ మధ్యాహ్న భోజనం లాంటి కార్మికులను ఈపీఎఫ్ ఈఎస్ఐ లాంటివి ఈ లేబర్ కోడ్‌లలో అనుమతించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులకై పోరాడేందుకు లేకుండా ఈ కోడ్‌లు ఉన్నాయని ఈ చర్యలు కార్మిక వర్గానికి ఉరి తాళ్ళుగామిగులుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సీత, పద్మ, రాములమ్మ, కనక, శిరీష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై ఎస్సై దాడి

**చంద్రుగొండ ప్రభాతవార్త :**




చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అరికట్టే లక్ష్యంతో పోలీసులు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నారు . బుధవారం సాయంత్రం, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తమ సిబ్బందితో కలిసి తిప్పనపల్లి డంపింగ్ యార్డ్ వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు పట్టుబడగా, వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, రూ. 7,190 నగదు, స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన క్రియాకలాపాలు చేయడం నేరం మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితానికీ, కుటుంబానికీ హానికరం. ప్రజలందరూ ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో శాంతి, భద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేసినారు ఎవరైనా ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యల్లో పాల్గొంటే, వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు ఏ విధమైన నేర సంబంధిత సమాచారం ఉన్నా 100 నంబర్‌కు కాల్ చేయండి లేదా చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది. ఎస్సై తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యులు కావాలి

**విద్యార్థుల దృష్టి జీవిత లక్ష్యంపై ఉండాలి**

**సిఐ తిరుపతి రెడ్డి ఎంఈఓ**



కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త

డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులు తమ దృష్టి అంతా జీవిత లక్ష్యంపై ఉండాలని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఎంఈఓ జయరాజ్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై బుధవారం కారేపల్లి ఆదర్శ పాఠశాలలో డ్రాయింగ్ కాంపిటీషన్లో వ్యాసరచన పోటీ సిఐఎస్ఐ ల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఒక మంచి ఉద్దేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగం అవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల దృష్టిఅంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధితగంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులుఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకుదూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన,గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసు శాఖకృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానేవిద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలునిరంతరం నిర్వహిస్తామన్నారు. మత్తుకు బానిసకావడానికి అనేక కారణాలు ఉంటా యని, పరిసరాలప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వల్ల చెడుమార్గాల వైపు వెళ్లవద్దన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ అరికట్టేందుకు యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీల్లో సభ్యులుగా చేరి యాంటి డ్రగ్స్ సోల్జర్లుగా సహకరించాలన్నారు. విద్యార్థులు ఎక్కువ సమయం స్కూళ్ళు, హాస్టళ్లలోనే ఉంటారని, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. సింగరేణి మండలం గల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. డ్రాయింగ్ కాంపిటీషన్లో మొదటి బహుమతి బి పుష్పాంజలి కేజీబీవీ సింగరేణి , ద్వితీయ బహుమతి పి సంతోష్ తెలంగాణ మోడల్ స్కూల్ , తృతీయ బహుమతి ఆలయ నిర్మల హై స్కూల్ అదేవిధంగా , వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి వర్షిని తెలంగాణ మోడల్ స్కూల్ ,ద్వితీయ బహుమతి యోగేశ్వరి ,తృతీయ బహుమతి దీప్తి జె డి ఏ వి మాదారం వీరిని విజేతగా ప్రకటించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ , భాస్కరరావు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ , మోడల్ స్కూల్ పాఠశాల సిబ్బంది ఆయా పాఠశాల నుంచి వచ్చినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..




## గ్రామపంచాయతీ కి నూతన భవనం ఏర్పాటు చేయాలి

**ఎమ్మార్వోకు వినతి**

కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ పంచాయతీకి శాశ్వత భవనం లేదని మండల అధికారులు పరిశీలించి గ్రామపంచాయతీ నిర్మాణం కొరకు స్థలం తోపాటు పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం ఎమ్మార్వో సంపత్ కుమార్ కు వినతి పత్రం బిజెపి నాయ కులు తురక నారాయణ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా గ్రామపంచాయతీకి కార్యాలయం లేకపోవడంతో గ్రంథాలయానికి కేటాయించిన భవనం లోనే కొనసాగుతుందన్నారు. గ్రామపంచాయతీ విస్తీర్ణం పెద్దది కావడంతో ప్రజలకు ఇబ్బందిగా మారిందని. ప్రభుత్వ భూమిలో స్థలం కేటాయించి పంచాయతీ కార్యాలయ భవనానికి నిధులు మంజూరయ్యేలా చూడాలని అధికారులను కోరారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ**

కామేపల్లి, జూన్ 25 ప్రభాత వార్త:

రైతాంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామేపల్లి తహసీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామేపల్లి మండల నాయకులు ఆంగోతులాలు, సోమనబోయిన ఉపేందర్, కోలా అప్పారావు, గుగులోతు భీమ్ సింగ్, ఆంగోత్ చిన్నా, జర్పల సామ్యా తదితరులు పాల్గొన్నారు.


## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై బి. సాయికుమార్**

కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో ఆదర్శంగా నిలవాలని కారేపల్లి సిఐ బి.తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయికుమార్ పిలుపునిచ్చారు. అంత ర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. క్రమశిక్షణ తో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. శైల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకే సంక్షేమ పథకాలు



**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కొణిజర్ల మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

కొణిజర్ల జూన్ 25 ప్రభాతవార్త:

ప్రజలందరినీ పేద, బడుగు, చిన్న, మధ్య తరగతులు అనే తరతమ్యంలేకుండా గొప్ప ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. బుధవారంకొణిజర్ల మండల కేంద్రంలో మండల పరిధి గ్రామాల వారికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ తో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొణిజర్ల మండలంలో మూడు నెలలకోసారి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతిసారి లక్షల రూపాయలు ప్రజలకు లబ్ధి చేకూరుతున్నాయని తెలియజేసి, నేడు సీఎం రిలీఫ్ ఫండ్ 27 చెక్కులకు గాను 7,46,500 అదే విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధి దారులకు 65 చెక్కులను గాను 6,507,540 చెక్కులను అందించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రంలో, ప్రజలందరూ పేద బడుగు చిన్న మధ్యతరగతి అనే తారతమ్యం లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థిక అవసరాలను తీర్చడమే కాకుండా గొప్ప ఆర్థిక శక్తిగా నిలబెట్టాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు అందించి ప్రజా పాలనలో ముందుకు సాగుతుందని తెలియజేసినారు. గత ప్రభుత్వం ప్రజలను సంక్షేమ పథకాలను విస్మరించి అనేక బూటకపు మాటలు మాట్లాడుతూ బురదల్లే కార్యక్రమాన్ని తీసుకొని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, నాటి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు చెప్పినారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ కుమారి, ఎంపీడీఓ రోజా రాణి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సూరంపల్లి రామారావు, చెరుకుమల్లి రవి, కోసూరి శ్రీను, దర్శి చెన్నారావు, కమతం రేణుక, పమ్మి అశోక్, గుండ్ల కోటి, నరేంద్ర నాయుడు, రెడ్డిబోయిన ముత్తారావు, గడిపూడి సురేష్, చల్లగుండ్ల సురేష్, మోషే, పొట్లపల్లి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, జిల్లా మహేష్, వినుకొండ రాంబాబు, ధరవత్ శంకర్ నాయక్, కోటేష్ నాయక్, తదితరులు గార్లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం

**మరొకరికి తీవ్ర గాయాలు**

కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామం వద్ద మంగళవారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన వాంకుడోత్ సాయి కుమార్ (22), అతని స్నేహితుడు భూక్య సాయి కుమార్‌తో కలిసి పనిమీద మోటార్ సైకిల్ పై ఖమ్మం వెళ్లి స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ ని గుర్తు తెలియని భారీ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాంకుడోత్ సాయి కుమార్ శరీర భాగాలు నుజ్జునుజ్జు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన భూక్య సాయి కుమార్ ను స్థానికుల సహాయంతో అంబులెన్స్ ద్వారా ఖమ్మం దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. మృతుడు వాంకుడోత్ సాయి కుమార్ తండ్రి రవి ఫిర్యాదు మేరకు బుధవారం కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు బాధితులు వినతి**

కామేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలని కోరుతూ బాధిత మహిళలు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు బుధవారం హైదరాబాద్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళల తో చైర్మన్ వెంకటయ్య మాట్లా డుతూ దాడి కి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ట్లు బాధిత మహిళలు తెలిపా రు. తమపై దాడికి పాల్పడిన వారిని రిమాండ్ చేసే వరకు పోరాడుతామన్నారు.

# నాటి ఎమర్జెన్సీను తలపిస్తున్న నేటి బిజేపి ప్రభుత్వ విధానం

*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త :*

నేటి బిజేపి ప్రభుత్వ విధానం నాటి ఎమర్జెన్సీను తలపిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఎమర్జెన్సీ విధించి నేటికి 50 సంవత్సరాలైన సందర్భంగా నేటి ప్రభుత్వ విధానంపై బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పులి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో పొన్నం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ఇందిరా గాంధి ప్రభుత్వం 1975, జూన్ 25న అర్ధరాత్రి ఎమర్జెన్సీ ప్రకటించి లక్షలాది మంది ప్రజాస్వామిక వాదులను అరెస్ట్ చేసి జైళ్ళలో పెట్టి విక్రుత చేష్టలకు వడిగట్టిందని, స్వేచ్ఛాయుత భారత దేశంలో ప్రశ్నించే తత్వం లేకుండా సైనిక పరిపాలన కొనసాగించిందని నేటి బిజేపి ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించకుండానే నాటి కాంగ్రెస్ ప్రభుత్వా విధానాన్ని



ఎమర్జెన్సీను గుర్తు చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ సదస్సులో అయినాల రామలింగేశ్వరరావు, కళ్యాణపు క్రిష్ణయ్య, శీలం ఫకీరమ్మ, రాజబోయిన సైదులు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, పేరసాని వెంకటయ్య, మేడి భిక్షం, గండమాల ఆనందరావు, కర్లకంత శ్రీనివాసరావు, అనుమోలు క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేపు క్రీస్తు జ్యోతి కళాశాలలో జాబ్‌మేళా

*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కొడవటిమెట్ట క్రీస్తుజ్యోతి కళాశాల ఆవరణలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ థోమస్, ఫాదర్ జస్టిన్ తెలిపారు. క్రీస్తు జ్యోతి కళాశాల అధ్యక్షులు అయిన జిల్లా బిషప్, సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, పిజి పూర్తి చేసిన వారు కూడా హాజరు కావచ్చని తెలిపారు. ఈ నెల 27న నిర్వహించే ఉద్యోగ మేళాలో ఐసిఐసిఐ బ్యాంక్, ఐరిష్ బ్యాంక్, మెడి ప్లస్, జిఎంఆర్, హెల్త్ కేర్‌కు సంబంధించి 25 కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారని వారు తెలిపారు.

# చిన్న పిల్లలో వచ్చే టిబి వ్యాధిపై అవగాహన

*తల్లాడ, జూన్ 25, ప్రభాతవార్త:*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి అలర్ట్ ఇండియా సారథ్యంలో వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ సమక్షంలో తల్లాడ మండలంలోని వైద్య సిబ్బందికి చిన్న పిల్లల్లో టిబి వ్యాధిని ఎలా గుర్తించాలి అనే దానిపై బుధవారం శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ టిబి వ్యాధి అనేది పెద్దవాళ్లలోనే కాదు పిల్లలలో కూడా వస్తుందని, పిల్లల్లో కూడా లక్షణాలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా జిల్లా క్షయ నిర్మూలన కార్యాలయానికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి అలర్ట్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, పిహెచ్‌సి టిబి నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, టీబి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్,



పల్లె దవఖానా డాక్టర్లు, సిబ్బంది, ఎఎన్ఎంలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ మందలించడంతో విద్యార్థి ఆత్మహత్యా యత్నం

## - మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు

*చుంచుపల్లి, జూన్ 25 - ప్రభాతవార్త:*

హోం వర్కు చేయడం లేదని మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని టీచర్ మందలించడంతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి... సుజాతనగర్ మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి చుంచుపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అయితే వారం రోజులుగా హోం వర్కు ఎందుకు చేయడం లేదని టీచర్లు మందలించారు. మనస్థాపానికి గురైన విద్యార్థి తన ఇంటి వద్దనే ఎలుకల మందు, కీటకాలు చంపే మందుని తాగి బుధవారం స్కూల్ బస్సు ఎక్కాడని బాధితుడు తెలిపాడని అన్నారు. అపస్మారక స్థితికి చేరడంతో బస్సులో ఉన్న తోటి విద్యార్థుల ద్వారా సమాచారం తెలిసిన వెంటనే విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించి కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం అందించాలని తల్లిదండ్రులు కోరడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

# మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం, జూన్ 25 - ప్రభాతవార్త:*



జిల్లాలో నవంబర్ - డిసెంబర్ మాసాల్లో నాటిన మునగ తోటలు ప్రస్తుతం పూత, కాయల దశలో ఉండటంతో, ఈ దశలో సరైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులకు సూచించారు. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు రైతులు తీసుకోవలసిన చర్యలపై వ్యవసాయ శాఖ నిపుణులతో కలిసి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు కీలక సూచనలు చేశారు...

### - నీటి నిల్వ నివారణ...

వర్షాకాలంలో తోటల్లో నీరు నిలవకుండా చూడాలి. మీరు నిల్వ ఉంటే మొక్కల వేర్లు కుళ్ళిపోవడం, తెగుళ్ల వ్యాపించడం జరుగుతుంది కాబట్టి నిల్వకుండా చేయాల్సిన అవసరం ఉంటుంది. దానికిగాను ఉపాధి హామీ పథకం కింద నీటి కుంటలు తవ్వించుకోవాలి. లేకపోతే రైతులు స్వయంగా చిన్న గుంటలు (3-3 మీటర్లు) తవ్వి నీరు పారేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.

### - తేమ నిర్వహణ...

వర్షాల మధ్య ఎండలు పడటం వల్ల తోటలో తేమ లోపించే అవకాశం ఉంది. కాయల దశలో తేమను నిలుపుకోవడం అత్యవసరం. తేమ/ నీరు సరైన స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

### - ఎరువుల వినియోగం...

పుష్పోత్పత్తి మరియు కాయల అభివృద్ధి దశలో మొక్కలకు పశువుల ఎరువు (510 కేజీలు), యూరియా (100 గ్రా), పొటాష్ (50 గ్రా) ఇవ్వాలి. లేదా డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులు 19:19:19 లేదా 13:0:45 వారానికి ఒకసారి ఇవ్వాలని సూచించారు.

### - కలుపు నివారణ...

పోషకాలు కలుపులకు పోకుండా, ప్రతి వారం తోట పరిశీలించి కలుపును తొలగించాలి.

### - పురుగు నియంత్రణ...

ఆకులను తినే గొంగళి పురుగుల నియంత్రణకు ( 15 రోజులకు ఒకసారి ) వేప కషాయం పిచికారి చేయాలి. అవసరమైతే నిపుణుల సూచనల మేరకు ప్రొక్లైమ్, కొరాజన్, డెలిగేట్ వంటివి వినియోగించాలి.

### - తెగుళ్ల నివారణ...

ఆకుమచ్చ తెగుళ్ల నియంత్రణకు వేప నూనె 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. లేదా కార్బెండజిమ్, మాంకోజెబ్ మందులు నిపుణుల సలహాతో వాడాలని సూచించారు . రైతులు ఈ సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు అని తెలిపారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి (ఏవో), విస్తరణ అధికారి (ఏఈవో) గ్రామస్థాయిలో ఈ సూచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సందేహాల నివృత్తికి అధికారుల అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సత్తుపల్లి వార్త

# జేవిఆర్ ఓసి మేనేజర్‌గా కళ్యాణ్ రామ్...

## - సన్మానించిన ఐఎన్టీయూసీ నేతలు...

*సత్తుపల్లి జూన్ 25 ప్రభాతవార్త :*



సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కు మేనేజర్ ( ఆపరేషన్స్ ) కళ్యాణ్ రామ్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకుబుధవారం మర్యాదపూర్వకంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ లు పాల్గొని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ 202526 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తి , ఉత్పాదకత లక్ష్యాల సాధనలో ప్రత్యేక గుర్తింపు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు. గని ప్రగతి కోసం క్రమశిక్షణ , పట్టుదల , అంకితభావం ప్రదర్శిస్తూ సంస్థ అభ్యున్నతి కోసం పనిచేసే కార్మికులపై ప్రేమాభిమానాలు చాటుతూ వారిని మరింత ప్రోత్సహించి కార్మిక వర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని , ప్రమాద రహిత గనిగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని క్రాంతి కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, సీతారామరాజు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐ వి రెడ్డి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్ , నాయకులు తిరుమలరావు , రాము, నాగేందర్, కిషన్ రావు, కొమురయ్య, రమేష్, శ్రీనివాసరావు, నరేందర్, గుమ్మడి వెంకటేశ్వర్లు , గాలి వెంకటేశ్వర్లు , లింగమూర్తి , అశోక్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్ననేటి బిజెపి ప్రభుత్వ విధానం

*పెనుబల్లి, జూన్ 25, ప్రభాతవార్త:*

నేటి బిజెపి ప్రభుత్వ విధానం నాటి ఎమర్జెన్సీని తలపిస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. బుధవారం సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన పెనుబల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ, 1975 జూన్ 25న అత్యవసర ఎమర్జెన్సీ ప్రకటించడం ద్వారా ఆనాడు కవులను, పత్రికా స్వేచ్ఛ లేకుండా ప్రజా ఉద్యమాలను తొక్కేసే పద్ధతిలో కమ్యూనిస్టు నాయకులను జైలు పాలు చేసిన చరిత్ర చీకటి రోజులు గడపాల్సి వచ్చింది అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో నయా ఫాసిస్టు విధానాలను, మనకు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని సగౌరవంగా కాపాడుకోవాల్సిన అవసరాన్ని మనం గుర్తించాలని, కానీ నేటి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్పు చేస్తూ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకు వస్తుందని ఆయన అన్నారు. అప్రకటిత ఎమర్జెన్సీ ని నేడు అమలు చేస్తున్నారని, రానున్న కాలంలో దీనికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నల్లమల్ల అరుణ ప్రతాప్, తడికమల్ల చిరంజీవి, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, సిపిహెచ్. కృష్ణ, తాండ్ర రాజేశ్వరరావు, నాగేశ్వరి, గుడిమెట్ల బాబు, పోట్రు. రాజారావు, అన్నపురెడ్డి లక్ష్మయ్య, చిల్లిముంత సీతారాములు, మల్లెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అందని ద్రాక్షగా పశువైద్యం..!!

-ఇష్టారాజ్యంగా విధులకు హాజరు.. - -సమయపాలనకు తూట్లు..
-ఎవరు ఎప్పుడు ఎక్కడుంటారో తెలియని స్థితి -పట్టించుకోని ఉన్నతాధికారులు
- ఇబ్బంది పడుతున్న ఆయా గ్రామాల రైతులు
-రోజులో కనీసం రెండు గంటలు కూడా విధినిర్వహణలో ఉండని వైనం
- ఉదయం వచ్చేది 10 గంటలకు..12 :30 వరకు క్లోజ్
-ఫోన్ చేసి అడిగితే పర్మీషన్ తోనే వెళ్లామంటూ సమాధానం





**కూసుమంచి, జూన్ 25 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలంలో మూగజీవాల రోదన ఎవరికీ వినిపించడంలేదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ఉండాల్సిన పశు వైద్యాధికారులు మధ్యాహ్నం అయిందంటే చాలు..ఆసుపత్రికి తాళం వేసి వెళ్ళిపోతున్నారు. పశువైద్య సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో రైతులు, గొర్రెల పెంపకందారులు, కోళ్ల ఫారంనిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జీతమే జీవితం అని కొందరు విధులకు హాజరవుతుంటే... వచ్చామా... వెళ్లామా...జీతం తీసుకున్నామా.. అనే తీరుతో కొందరు వ్యవహరిస్తున్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రం పరిధిలో గట్టుసింగారం, జక్కేపల్లి, ఈశ్వరమాధారం, పాలేరు సెంటర్లలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్ల పరిధిలో విధులు నిర్వహించే సిబ్బంది కొందరు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే, మరి కొందరు యథా రాజా...తథా ప్రజా అన్న రీతిగా విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరిస్తూ తమ పని తాము కానిచ్చుకుంటూ ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారు. విధులలో ఉండేది రోజులో రెండు లేదా మూడు గంటలు మాత్రమే ఉంటూ, తమ సొంత పనుల కోసం వైద్యాధికారికి కనీసం సమాచారం ఇస్తే ఇచ్చి, లేకపోతే తమ ఇష్టారాజ్యంగా ఆసుపత్రికి తాళాలు వేసి, గేట్లు మూసి వెళుతున్నారు. తమ పశువుల వైద్యం కోసం వచ్చి గేటు తాళం వేసి ఉండడంతో.. స్థానికులు వెనుదిరిగి నిరాశగా ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సమయపాలన పాటించకుండా పశు వైద్యాధికారులు ప్రతినిత్యం ఉదయం గంట లేటు, సాయంత్రం గంట సమయం ముందే ఆసుపత్రి మూసి..గేటుకు తాళం వేసి వెళుతున్నారని ఆయా గ్రామాలకు చెందిన రైతులు వాపోయారు. మంత్రి మాటపెడచెవిన పెడుతున్న వైనం..రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని ప్రధాన మండలం కూసుమంచి. మంత్రి అనేక సందర్భాలలో అధికారుల సమావేశాలు నిర్వహించి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా విధులు నిర్వహించాలని తనదైన శైలిలో మందలించినా, కూసుమంచి పశువైద్య విభాగంలో విధులు నిర్వహించే సిబ్బంది మాత్రం మంత్రి చెబితే...చేయాలా..? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తున్న సిబ్బంది తీరుపై సమగ్రమైన విచారణ చేపట్టి, ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్న పశువైద్య సిబ్బందితీరుపై జిల్లా పశువైద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండలంలో పశుపెంపకందారులు కోరుతున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి



**నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా చేసుకుని ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు చేయాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ఆ పార్టీ నాయకుడు కనకబండి సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడుతూ ఓట్ల కోసం కాకుండా ప్రజా సమస్యలే ఎజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడేది సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అని ఆయన చెప్పారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరుస్తుందని ఆయన విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేసేందుకుపార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన ఉపేందర్, నాయకులు కర్నాటి నళినిరాణి, రాయల మాదవరావు, మాళోతు అయోధ్య, పాలపాటి అశోక్, కౌన్సిల్ సభ్యులు చావా గణపతి, వల్లలా కృష్ణ, పొలంపల్లి నారాయణ,కాశబోయిన అయోధ్య, మేకల పుల్లయ్య, అనంత పుల్లయ్య, యలగాల వేంకటేశ్వర్లు,బాలిన కృష్ణంరాజు, తమ్మిశెట్టి మమత, భూక్యా రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**నేలకొండపల్లి జూన్ 25 ప్రభాతవార్త:**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరినాగరాజు వెల్లడించారు.రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూవానకాలం సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేసిందని ఆయన చెప్పారు. రైతు భరోసా పంపిణీ పై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు చేపట్టిందని ఆయన అన్నారు. రైతులకు ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ, వరి ధాన్యం సన్నాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు భీమా వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికిదక్కిందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఆయన రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్ననాటి జ్ఞాపకాల గుర్తుగా సీసం గోలీల టోర్నమెంట్

**వైరా. జూన్ 25 ప్రభాతవార్త**
వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సిద్దు యాదవ్ ఏర్పాటు చేసిన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుగా సీసం గోలిల టోర్నమెంట్ ని వైరా ఎస్సై రామారావు ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ రామారావు మాట్లాడుతూబాల్యం నచ్చని వారు ఎవ్వరు ఉండరేమో అది పల్లెటూరి లో ఐనా పట్నం ఐనా పల్లెటూరి బాల్యం ప్రకృతి తో ముడి పడి ఉంటె, పట్నపు బాల్యం నాగరికత మరియు ఆధునికత కలగలిపి ఉంటుంది.కాని పట్నం లో బాల్యం టెలిస్కోబు లో నక్షత్రాలు చూస్తే ,పల్లెటూరి పిల్ల వాడికి వేగు చుక్క తెల వారుతుందని చెప్తుంది.ఇక్కడ ప్రకృతి తో బంధం,అక్కడ కృత్రిమమైన అనుభవం.కాని ఇప్పటి తరం పల్లెటూరి పసితనాన్ని చంపేస్తుంది.ఆటలు లేవు,ఎండా కలం సెలవులు లేవు,ఉన్నా అమ్మమ్మ గారి ఊరికి వెళ్లి ఆడుకునే ఆటలు లేవు. పరీక్షలు, కోచింగులు, భవిష్యత్తుని గురించి భయాలు, చినపుడే కళ్ళ జోళ్ళు వస్తున్నాయి. అందరూ జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఉండాలని. ఇలాంటి చిన్ననాటి జ్ఞాపకాల టోర్నమెంట్లు మరిన్ని పెట్టాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి అందుకున్న కందుల ఓంకార్,గుమ్మ నరేష్ గెలుపొందారు వారికి రూ 1,116/ సిద్దు యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లూకోర్టు రమేష్, కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు..

## విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత మాదే

**కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తే కల్పిస్తుందని గుణాత్మకమైన విద్యా బోధన ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత మాదేనని లావుడియా తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేలోత్ రాములు అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పరిధిలోగల లావుడియా తండా ప్రాథమిక పాఠశాల యందు బుధవారం విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ చేశారు. అదేవిధంగా నూతనంగా పాఠశాలలో 12 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను హెచ్ఎం గ్రామస్తులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు ఆంగ్లంలో బోధించడంతోపాటు గుణాత్మకమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు వారి విద్యకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నేడు ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు అవకాశాలు పొందుతున్నారని గుర్తు చేశారు. నా మీద నమ్మకంతో పాఠశాలకు పంపిన విద్యార్థుల భవిష్యత్తు పట్ల కల్పించిన భరోసాను విస్మరించని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం

**కారేపల్లి: జూన్ 25 ప్రభాతవార్త**



సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని కాంగ్రెస్ మాణిక్యారం గ్రామ శాఖ అధ్యక్షుడు చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న) కొనియాడారు. మాణిక్యారం రైతు వేదిక వద్ద బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చాగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ పరిపాలిస్తోందని, పేదలందరికీ ఏదో ఒక విధంగా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈదర చలపతి, ఈసాల నాగేశ్వరరావు, నూనావత్ గన్యా, భూక్య వాచ్య, ధారావత్ బద్దులాల్, యడ్లపల్లి రాము, కొత్తూరి రామారావు, భూక్య రాంబాబు, డేగటి గోపాల్, చల్ల నాగేష్, ఈదర కోటేశ్వరరావు , భూక్యా చాంది, భూక్య కోటయ్య ,నామ బుచ్చయ్య , ఫూల్ సింగ్, కడియాల సుధాకర్ ,భూక్య సైదా, గుగులోతు వీరన్న, భూక్య పవన్, తమ్మిశెట్టి యాలాద్రి, గడిపర్తి అప్పారావు, కొర్లపాటి కోటయ్య, తోటకూరి సాయిరాం, అనసూరి అప్పారావు పాల్గొన్నారు.

## పిట్టల్లా రాలిపోతున్న మూగ జీవాలు !!

### తీవ్ర ఆందోళనలో అడివిమల్లెల రైతాంగం

**పెనుబల్లి,జూన్ 25 ప్రభాతవార్త :**



అడవిమల్లెలలో గత నాలుగు రోజుల్లో పదుల సంఖ్యలో పాడి పశువులు పిట్టల రాలిపో తున్నాయి. అంతు చిక్కని వ్యాధితో కళ్ళ ముందే జీవచ్ఛవాలుగా పడిపోతున్న మూగజీవాలను చూసి రైతులు లబోదిబో మంటున్నారు. పశువైద్యాధికారులు గ్రామంలో వైద్యం చేసినప్పటికీ పశువులను మాత్రం కాపాడలేకపోతున్నారు. జబ్బు బారిన పడిన పశువు లను కాపాడుకునేందుకు రైతులు వేలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయిస్తున్నా మూగజీవాలను మాత్రం కాపాడుకోలేకపోతున్నారు. గ్రామంలో ఇప్పటికి గడిచిన నాలుగు రోజుల్లో పది మంది రైతుల చూడి గేదెలు, పాడి గేదలు మృత్యువాతకు గురయ్యాయి. ఇప్పటివరకు మృతి చెందిన పశువుల వలన గ్రామంలోని రైతాంగం సుమారు ఆరు లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఇట్టి విషయాన్ని ప్రకృతి విపత్తుగా పరిగణలోకి తీసుకొని నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేయాలని గ్రామంలోని మిగిలిన పశువులను కాపాడాలని,గ్రామ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు


# మెఘా కంపెనీపై ఏడాది నిషేధం

**కేరళలో జాతీయ రహదారి కూలిన ఫలితం**

**పెనాలిటీ విధించేందుకు షోకాజ్ నోటీస్**

**మన సీతారామా నిర్మాణంలోనూ ఈ సంస్థకే అగ్రాసనం**

**ఇక్కడ మాత్రం నాణ్యతకు ధోకాలేదంటున్న నిపుణులు**



**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

నిర్మాణ రంగంలో రారాజుగా వెలిగిపోతున్న "మెఘా" సంస్థకు కేరళ రాష్ట్రంలో ఎదరుదెబ్బ తగిలింది. కాసర్‌గడ్ జిల్లా చెంగల్..నీలేశ్వర్ సెక్షన్ లో కొత్తగా నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 66 పనుల్లో ఓచోట రిటైనింగ్‌వాల్ కుప్పకూలింది. హైబ్రీడ్‌ఏన్యుటీ మోడ్‌లో ఈ కంపెనీ నిర్మాణ పనుల టెండర్ దక్కించుకున్నది. కాగా తాజా దుర్ఘటన నేపథ్యంలో జాతీయ రహదారుల సంస్థ వారు ఏడాదిపాటు ఎలాటి బిడ్డింగ్స్‌లో పాల్గొనకుండా మెఘాపై నిషేధం విధించడమే కాకుండా.,కొన్నికోట్ల పెనాలిటీని కూడా ఇంపోజ్ చేసేందుకు సయితం షోకాజ్ నోటీస్‌లు ఇచ్చినట్లు కొన్ని ప్రముఖ పత్రికలు వెల్లడించాయి. నాణ్యతా లోపాల కారణంతోపాటు పర్యవేక్షణలోపం క్షమించరానిదనే కోణంలో ఎన్‌హెచ్ తీవ్రంగా స్పందించినట్లు అనేక మాధ్యమాలు బహిర్గతం చేశాయి. వారం రోజుల క్రితం సంఘటన జరిగినట్లు అవి రిపోర్ట్ చేయడం గమనార్హం. సరే..ఇందులో ఎవరిది లోపం, ఎక్కడ తేడా జరిగింది, నిజంగా నాణ్యతలేదా, మరేఇతర కారణాలేమైనా ఉన్నాయా అనేది సమగ్ర విచారణలో మాత్రమే ధృవపడుతుంది. అంత పెద్దకంపెనీకి ఇదో చిన్న అపశృతి మాత్రమే. జాతీయ స్థాయిలో అన్ని ప్రభుత్వాలతో సత్సంబంధాలు నెరిపే ఏ నిర్మాణ కంపెనీకైనా ఎదురొచ్చే కష్టనష్టాలు చాలా పరిమితమనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

**మన సీతారామా పనుల్లోనూ అగ్రాసనం**

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లోని ప్రధాన విభాగాల్లోని నిర్మాణమంతా ఈ మెఘా కంపెనీకే కట్టబెట్టారు. కీలక పంప్‌హౌజ్‌లు, భారీ సబ్‌స్టేషన్లు, కొన్ని ప్యాకేజీల్లో ప్రధాన కాలువలు, ఇలాంటి పనులు వీరే చేపట్టారు. బిజికొత్తూరు పంప్‌హౌజ్ వద్ద ఫ్రాన్సిస్‌టర్బయిన్ టెక్నాలజీ పంప్‌హౌజ్‌లో 6 సిక్రోనస్ మోటార్ల అమరిక. ఒక్కో మోటారు సామర్ధ్యం 25 మెగావాట్లు. రెండవ పంప్‌హౌజ్ వికె.రామవరం వద్ద. ఇక్కడా 6 మోటార్లు ఒక్కో మోటారు సామర్ధ్యం 40మెగావాట్లు. మూడు కమలాపురం. ఈ పంప్‌హౌజ్‌లో 5మోటార్లుంటాయి. ఒక్కోదాని కెపాసిటీ 40 మెగావాట్లే. తర్వాత దిబ్బగూడెం వద్ద ఉండే హౌజ్‌లో 18మెగవాట్లవి 2 మోటార్లుంటాయి. ఇది దాటాక 40మెగావాట్లవి 5మోటార్లు రోళ్లపాడు, 30 మెగావాట్లవి 2 మోటార్లు సత్తుపల్లి వద్ద ఉంటాయి. వీటన్నింటికీ 400/200/11 కెవి సబ్‌స్టేషన్‌ని కమలాపురం వద్ద ఇదే కంపెనీ నిర్మించి, పైన పేర్కొన్న అన్ని పంప్‌హౌజ్‌ల మోటార్లకూ ఇక్కడినుంచి విద్యుత్‌ని సరఫరా చేస్తుంది. అదేవిధంగా కొన్ని ప్యాకేజీల్లో ప్రధాన కాలువల నిర్మాణాన్ని కూడా మెఘా చేపట్టిన విషయం తెలియంది కాదు. రూ.13263.860 కోట్ల అదనపు అంచనాలతో ఇప్పటికే దాదాపు రూ.9వేల కోట్లకు పైగా బిల్లుల చెల్లింపులు పూర్తయిన ఈ "మెగా" ఎత్తిపోతల నిర్మాణ విషయంలో "మెఘా" కంపెనీ పాత్ర చాలా ప్రధానమంటూ (సిగ్నిఫికెంట్ రోల్) అధికారిక కీర్తనలే వినిపిస్తుంటాయి. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటూ "కాళేశ్వరం బాహుబలి" పంపుల సంగతులు సగటు పౌరుల మెదళ్ళలో (కేరళ ఉదంతం నేపథ్యంలో) ఒక్కసారిగా తళుక్కుమంటాయి. దీంతోబాటే సీతారామా పంప్‌హౌజ్‌లు కాలువలూన్నూ.

ఎక్కడో ఏదో జరిగిందని దాన్ని మనదాంతో ముడిపెట్టుకుని తలచుకుంటూ ఆందోళన చెందడం సరికాదేమో. ఏదీ ఇంకా ప్రతిష్ఠాత్మక లిఫ్ట్ పూర్తి కాలేదుకదా. గోదావరి నదినుంచి 67 టిఎంసిలకు పైగా ఈ పంప్‌హౌజ్‌లు తోడి కిలోమీటర్ల కొద్దీ కాలువల్లో పారించాలి. పేరుకి లాంఛనంగా "కమీషనింగ్" పూర్తయిందని మమ అనిపించారు. రేపొద్దున ప్రాజెక్ట్ పూర్తిస్థాయి అందుబాటులోకి వచ్చినప్పుడు మాత్రమే నాణ్యతల గురించిన నిగ్గు తేలేది.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, బ్యూరో జూన్ 25, ప్రభాత వార్త**

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్దతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. నగర మేయర్ నీరజ మాట్లాడుతూ డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పోరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు.

ఖమ్మం నగరాన్ని సుంద రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లా డుతూ.. 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రా యల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతి మా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్‌లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364